## పి వి కే 5 ఇంక్లైన్ ఉద్యోగి షేక్ హుమాయున్ ను అభినందించిన

### సింగరేణి పీవీకే 5 ఇంక్లైన్ గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : వృత్తిలో నైపుణ్యత,అనుభవజ్ఞత తో రక్షణ గా పని చేస్తూ సంస్థకు సేవలందిస్తున్న కొత్తగూడెం ఏరియా లోని సింగరేణి పి వి కె గని ఉద్యోగి షేక్ హుమాయూన్ ను అభినందించిన గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్ మరియు అధికారులు వైండింగ్ ఇంజన్ లో అపార అనుభవం ప్రతిభ పాటవాలతో పాటు కార్మిక నేత గా పిట్ కార్యదర్శి గా సేవలందిస్తున్న పీ వీ కే గని ఉద్యోగి షేక్ హుమాయూన్ సేవలను గుర్తించిన యాజమాన్యం ఆయనకు గని మొదటి షిఫ్ట్ లో సన్మానం చేసి ప్రశంస బహుమతిని అందించారు. కంపెనీ పట్ల బాధ్యత తో వ్యవహరిస్తూ కార్మిక సంఘం లో పిట్ కార్యదర్శి గా కార్మికులకు సేవలు అందించడమే గాక పనిలో తన విలువైన అనుభవాన్ని ఉపయోగిస్తూ నిబద్ధత గల కార్మికుడిగా పని చేయడం చాలా గొప్ప విషయం అని అందుకే ఆయనను అభినందిస్తూ ప్రశంసా పత్రాన్ని అందజేస్తున్నామని గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఫిట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్. నాగేశ్వరరావు, రాజేశ్వరరావు, సాయి పవన్, భూక్య రమేష్ నాగేశ్వరరావు, ఈ అనిల్, రాకేష్, శ్రీనివాస్ , బివి రమణ, సుభాష్, కుమార్ రావు, మనీష్, భాస్కర్, రఫీ, దేవ్ సింగ్, ఇరుప కృష్ణ, శ్రీ వర్ధన్ రెడ్డి, రామానాయుడు, దాసరి శ్రీను, ఎస్ రమేష్, నరసింహారెడ్డి, గంగారావు, విక్రం, పరమేష్, గౌస్, అధికారులు , వివిధ సంఘాల నాయకులు చిలక రాజయ్య, విజయగిరి శ్రీనివాస్, నమిల్ల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## నూర్ బాషా సంఘం అధ్యక్షుడికి సన్మానం



మెట్ పల్లి(గౌతమ్ న్యూస్): నూర్ బాషా (ముస్లీం) సంఘం ఎన్నికల్లో అబ్దుల్ రబ్ విజయం సాధించగా సోమవారం టిపిసిసి కల్వకుంట్ల సుజిత్ రావు నివాసంలో రబ్ ను శాలువాలతో ఘనముగాగ సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కూతుబ్ పాషా, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కూన గోవర్ధన్, టీపీసీసీ ఫిషర్మాన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, మల్లాపూర్ మండల సేవాదళ్ అధ్యక్షులు యండి నాసర్, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్న రెడ్డి,జిల్లా సేవాదళ్ ప్రధాన కార్యదర్శి సింగారపు అశోక్,ఇబ్రహీంపట్నం మండల ఫిషర్మాన్ అధ్యక్షులు మగ్గిడి నందం, కల్లెడ గంగాధర్,మామిడి రాజశేఖర్ రెడ్డి, యండి జాఫర్,రవి, కోడిమ్యాల నిఖిల్,గోపిడి నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## సురేష్ బాబు నేటితరం న్యాయవాదులకు ఆదర్శం

### సంతాపసభలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం: కమ్యూనిస్టు భావాలను పుణికిపుచ్చుకున్న వట్టికొండ సురేష్ బాబు తన తుదిశ్వాస వరకు ప్రజా సేవకు అంకితమయ్యారని, అయన ప్రజా సేవకు మారుపేరని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సీనియర్ న్యాయవాది, పట్టణ ప్రముఖులు వట్టికొండ సురేష్ బాబు సంతాప సభ చుంచుపల్లి మండలంలోని కమ్మవారి సంత్రంలో సోమవారం జరిగింది. సంతాపసభలో కూనంనేని మాట్లాడుతూ న్యవాద వృత్తిని ఎంచుకొని అన్యాయానికి గురవుతున్న పేదలపక్షం వహించి వారికి న్యాయం జరిగేవరకు పోరాడారని అన్నారు. కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా, కొత్తగూడెం క్లబ్బు కార్యదర్శిగా, కమ్మ సేవాసమితి అధ్యక్షులుగా విశేష సేవలు అందించారని, నేటితరం న్యాయవాదులకు ఆదర్శమని, అయన అడుగుజాడల్లో ప్రజా సేవకు అంకితం కావాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, నాయకులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి మురళి, రమేష్ బాబు, తుళ్లూరు బ్రహ్మయ్య, రామనాధం, కోనేరు పూర్ణ, బిక్కసాని నాగేశ్వర్ రావు, మాధవరావు, వర్ధన్ రావు, ప్రసాద్, శ్యామ్, కోటేశ్వర్ రావు, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## 2వ వార్డుకు చెందిన యువకులు ఎంఐఎం లో చెరికాలు




కోరుట్ల (గౌతమ్ న్యూస్): పట్టణంలో నీ అల్ ఇండియా మజ్లిస్ ఇంతేహదుల్ ముస్లిమిన్ పార్టీ కార్యాలయంలో కోరుట్ల పట్టణంలో ని 2వ వార్డు చెందిన యువకులు ఎంఐఎం పార్టీ లో అధ్యక్షుడు మహ్మద్ రఫీక్ ఆధ్వర్యంలో చెరారు . ఈసందర్భంగా ఎంఐఎం అధ్యక్షుడు మహ్మద్ రఫిక్ మాట్లాడుతూ ఎంఐఎం లో చెరిన యువకులను ధన్యవాదాలు తెలుపుతూ వార్డులోనీ ఏ పని చేసినా ప్రజల సమస్యల పరిష్కారం కోసం చెయ్యాలనీ యువకులను తేలుపారు. తమ వార్డులో ఎం సమస్యలు వున్న నా దృష్టిలో కి తీసుకోనీ వస్తె అ సమస్యలను పరిష్కారాం చేయడానికి కృషి చెస్తాను.ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎంఐఎం సెక్రటరీ రవూఫ్ ఉర్ రహ్మాన్ ,జాయిన్ సెక్రటరీ అబ్దుల్ రహీం ,అబ్దుల్ వాజిద్ ,క్యాషియర్ ఎండీ ముజాహిద్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ హాఫీజ్ ,ముస్తాక్, ఉస్మాన్ ,సురేష్ అన్న, సమీర్ ఫయాజ్ ,చంద్ 2వ వార్డు యువకులు తదితరులు పాల్గొన్నారు

## శంషాబాద్ కొత్వాల్ గూడ చిన్నమ్మ హెూటల్ దగ్గర రోడ్డు ప్రమాదం



శంషాబాద్(గౌతమ్ న్యూస్): రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ కొత్వాల్ గూడ ఔటర్ రింగు రోడ్డు వద్ద సర్వీస్ రోడ్డు లో భారీ రోడ్డు ప్రమాదం.బైక్ అదుపుతప్పి ఢీ వైదర్ ను ఢీ కొట్టిన బైక్. బైక్ పై ప్రయాణిస్తున్న వ్యక్తి ఒకరి మృతి.మరో వ్యక్తికి తీవ్ర గాయాలు.హుటాహుటిన ఆసుపత్రికి తరలింపు,పరిస్థితి విషమం.రాజేంద్రనగర్ నుండి ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు మీదుగా శంషాబాద్ వైపు వస్తున్న హెూండా షైన్ వాహనం. కొత్వాల్ గూడ చెన్నమ్మ హెూటల్ వద్దకు రాగానే అదుపు తప్పి ఢీ వైదర్ ఢీ కొట్టి స్తంభాన్ని ఢీ కొట్టిన బైక్ తీవ్ర గాయాల పాలై స్పాట్ లో ప్రాణాలు విడిచిన బైక్ పై ప్రయాణిస్తున్న వ్యక్తి.మరో వ్యక్తిని ప్రైవేటు ఆసుపత్రికి తరలింపు..



# జర్నలిస్టుల ఆత్మహత్యలు రాష్ట్రంలో చాలా బాధాకరమైన విషయం...

### మృతి చెందిన జర్నలిస్టు కుటుంబానికి ఐదు రోజుల లోపు రాష్ట్ర ప్రభుత్వం 10 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించాలి... ఎల్పీ న్యూస్ సీఈఓ - తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం జగిత్యాల జిల్లా అధ్యక్షుడు తరి రాజశేఖర్...



మెట్ పల్లి(గౌతమ్ న్యూస్): జర్నలిస్టులకు ప్రతినెల ప్రభుత్వం జీతం కేటాయించాలి అని ఎల్పీ న్యూస్ సీఈఓ తరి రాజశేఖర్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జర్నలిస్టులు ఆత్మహత్యలపై ఎల్పీ న్యూస్ సీఈఓ, తరి రాజశేఖర్ స్పందించారు.. ఈ సందర్భంగా ఆయన ఓ ప్రకటనను విడుదల చేశారు. ఈ సందర్భంగా తరి రాజశేఖర్ మాట్లాడుతూ, మృతి చెందిన జర్నలిస్టు కుటుంబానికి ఐదు రోజుల లోపు రాష్ట్ర ప్రభుత్వం 10 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించాలి అని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమం, వృత్తి భద్రత, వారి కుటుంబ పరిస్థితులపై ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఉందని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమాన్ని విస్మరిస్తే రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు తప్పవని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ మాదిగ జర్నలిస్టు ఫోరం జిల్లా అధ్యక్షులు తరి రాజశేఖర్ హెచ్చరించారు. నాలుగు రోజుల వ్యవధిలో ఉత్తర తెలంగాణ ప్రాంతంలో జరిగిన ఇద్దరు జర్నలిస్టుల ఆత్మహత్యలు జర్నలిజంపై ఆధారపడి బతుకుతున్న వారి జీవితాల్లోని దుర్భర పరిస్థితులకు అద్దం పడుతున్నాయని అన్నారు. మంగళవారం గోదావరిఖని పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు నాయిని మధునయ్య, శుక్రవారం వరంగల్ జిల్లా కేంద్రంలో మరో యువ పాత్రికేయుడు యోగి రెడ్డి కుమార్తెతో సహా ఆత్మహత్యలు తమను కలచి వేశాయని అన్నారు. యాజమాన్యాల నుండి జీతభత్యాలు లేకపోయినా, సమాజ హితమే లక్ష్యంగా అనేకమంది జర్నలిజం వృత్తిపట్ల ఆకర్షితులై, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా కొనసాగుతున్నారని చెప్పుకొచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలోనూ 200 మందికి పైగా జర్నలిస్టులు ఆర్థిక పరిస్థితులు, అనారోగ్య కారణాలతో మృతి చెందిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణలో జర్నలిస్టుల సంక్షేమం, వృత్తి భద్రత, వారి జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ మాదిగ ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. సమాచార పౌర సంబంధాల శాఖ, మీడియా అకాడమీలకు సమాంతరంగా, జర్నలిస్టుల కోసం ప్రత్యేక వ్యవస్థను తీసుకువచ్చి, దానికి తగినన్ని నిధులు కేటాయించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ బ్యూరోక్రాట్ల చేతుల్లో, మీడియా అకాడమీ ఒక సంఘానికి నేతృత్వంవహిస్తున్న నేత కనుసన్నల్లో నడుస్తుండడం వల్ల,యావత్ తెలంగాణ జర్నలిస్టు సమాజానికి ఈ వ్యవస్థల పట్ల సంపూర్ణ విశ్వాసం లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం పోరాడుతున్న అన్ని సంఘాల ప్రతినిధులను భాగస్వాములను చేస్తూ తెలంగాణ జర్నలిస్టుల కోసం ప్రత్యేక వ్యవస్థను ప్రభుత్వం రూపొందించాలని, ఇందుకుగాను అని సంఘాల నేతలతో సంయుక్త సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశంలోని కొన్ని రాష్ట్రాలు అమలు చేస్తున్న విధంగా తెలంగాణలో జర్నలిస్టుల పెన్షన్ విధానాన్ని తీసుకురావాలని, రాష్ట్రవ్యాప్తంగా అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో చెల్లుబాటు అయ్యే విధంగా జర్నలిస్టుల కోసం ప్రత్యేక ఆరోగ్య భీమా పథకం రూపొందించాలని, రాష్ట్రంలో పత్రిక యాజమాన్యాలకు జారీ చేస్తున్న ప్రకటనలు నుండి ప్రభుత్వం కొంత మొత్తాన్ని రికవరీ చేసి దానిని జర్నలిస్టుల సంక్షేమం కోసం వేయించాలని తరి రాజశేఖర్ డిమాండ్ చేశారు.

# సింగరేణి కార్మికులకు లాభాల వాటా సాధించిన ఘనత కె.ఎల్ మహేంద్రదే

### కొత్తగూడెం ఎమ్మెల్యే, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు కూనంనేని.

### సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కెఎల్ మహేంద్ర 17వ వర్ధంతి.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : సింగరేణి కార్మికవర్గానికి లాభాలవాటా సాధించి పెట్టిన ఘనతే కెల్.మహేంద్రదేనని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవఅధ్యక్షులు , కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. ప్రపంచ కార్మిక సంఘాల సమాఖ్య, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ మాజీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సి కెఎల్.మహేంద్ర 17వ వర్ధంతిని సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం శేషగిరిభవన్లో ఘనంగా నిర్వహించారు. తొలుత మహేంద్ర చిత్రపఠానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సంస్మరణ సభలో కూనంనేని మాట్లాడుతూ సింగరేణి సంస్థ నష్టాలకు సమ్మెలే కారణమంటూ అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆరోపణలపై కెల్ మహేంద్ర తీవ్రవంగా స్పందించారన్నారు. ముఖ్యమంత్రి హామీని చట్టబద్ద హక్కుగా సాధించేందుకు మహేంద్ర కృషి చేశారని అన్నారు. రెండున్నర దశాబ్దాలుగా కార్మికులు లాభాల వాటాను అనుభవిస్తుంటే ముఖ్యమంత్రులు లాభాల వాటా శాతాన్ని ప్రకటిస్తూ తామేదో కార్మికులకు మేలు చేస్తున్నామని ప్రచారం చేసుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సమాన అవకాశాలతో బ్రతుకుసాగించే లోకాన్ని నిర్మించాలని మహేంద్ర కలలు కనేవారని ఆ లక్ష్యం ఇంకా నెరవేరలేదన్నారు. సింగరేణి యాజమాన్యంతోపాటు జాతీయంగా, అంతర్జాతీయంగా యాజమాన్యాలతో జరిగిన చర్చల్లో సమయస్పూర్తితో వ్యవహరించి కార్మిక వర్గానికి అనేక హక్కులు సాధించి పెట్టారని కొనియాడారు. శ్రామిక వర్గ శ్రేయోరాజ్యం కోసం తన జీవితకాలమంతా శ్రమించిన అంతర్జాతీయ శ్రామిక యోధుడు కెఎల్.మహేంద్ర లేనిలోటు కార్మిక వర్గానికి తీరనిదని, ఆయన ఆశయాల సాధనకోసం కార్యకర్తలు పునరంకితం కావడం ద్వారానే ఆయన కోరుకున్న సమసమాజాన్ని స్థాపించగలమన్నారు. కార్యక్రమంలో సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే. సాబిర్ పాషా, యూనియన్ సలహాదారులు దమ్మాలపాటి శేషయ్య, యూనియన్ కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, ఆర్గ నైజింగ్ కార్యదర్శి జి. వీరస్వామి, జక్కుల గట్టయ్య, కె.రాములు, మాతంగి లింగయ్య, అన్యం లక్ష్మినారాయణ, మధు కృష్ణ, యూసుఫ్, జహీర్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ జాతీయ రహదారిపై బెంగుళూరు హైవే పై రోడ్డు ప్రమాదం



శంషాబాద్(గౌతమ్ న్యూస్): రాజేంద్రనగర్ పరిధిలోని శంషాబాద్ సాతంరాయి వద్ద రోడ్డు క్రాస్ చేస్తున్న పాద చారినీ ఓ ఢీ కొట్టిన బస్సు. శంషాబాద్ నుంచి అజిత్ నగర్ కు విద్యార్థులను తీసుకు వెళ తున్న స్కూల్ బస్ స్కూల్ బస్సు మెలువ స్కూల్ బస్సు గా గుర్తించారు. గాలీ లోకి ఎగిరి బస్సు పై పడ్డ గుర్తు తెలియని వ్యక్తి. స్పాట్ లో ప్రాణాలు విడిచిన పాద చారి. బస్సు తో పారిపోయి డ్రైవర్ ఎయిర్ పోర్ట్ పోలీస్ స్టేషన్ లో లొంగిపోయిన డ్రైవర్. మితిమీరిన వేగమే ప్రమాదానికి ఉన్ని కారణం అంటున్న పోలీసులు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

## మరిపెడ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు..



మరిపెడ (గౌతమ్ న్యూస్): మరిపెడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలను నిర్వహించడం జరిగింది. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సౌజన్య రబీస్క , రాష్ట్రీయ బాల స్వస్త్య కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ ఈ సీజన్లో వచ్చేటువంటి జబ్బులను




ఎదుర్కోవాల్సినటువంటి విధానాన్ని విద్యార్థులకు తెలియజేశారు. తదుపరి ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న బాలబాలికలకు ఆరోగ్య పరీక్షలు చేయడం జరిగింది. విద్యార్థుల యొక్క ఎత్తులు మరియు బరువుల కొలతలు తీసుకోవడం జరిగింది. అనారోగ్యంగా ఉన్న విద్యార్థిని విద్యార్థులను గుర్తించి తగు మాత్రలు ఇవ్వడం జరిగింది. తీవ్ర అనారోగ్యంతో ఉన్న విద్యార్థులను మహబూబాబాద్ జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేయడం జరిగింది.ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంత రావు, సీనియర్ ఉపాధ్యాయులు రామ్మోహన్ బయగాని, ఏఎన్ఎం కళ్యాణి, ఉపాధ్యాయ బృందం జనార్ధనా చారి, దేవుల, నెహ్రూ, స్వప్న, ప్రకాష్, శౌరి, రమేష్ రెడ్డి, లెనిన్, ప్రసాదరావు, జహీదా, సురేష్, బాబురావ్, రాజకుమారి, మంజుశ్రీ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## శంషాబాద్ సి సి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



శంషాబాద్ (గౌతమ్ న్యూస్): శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని తొండుపల్లి కిషన్ గూడ 11 వ వార్డులో సుమారు 15 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గారి చేతుల మీదగా శిలాఫలకాన్ని ఓపెన్ చేయడం జరిగింది మరియు శంషాబాద్ మున్సిపల్ చైర్మన్ సుష్మ మహేందర్ రెడ్డి. గణేష్ గుప్తా. నర్సింగ్ కమిటీ చైర్మన్ వెంకటేష్ గౌడ్. మరియు 11 వ వార్డు కౌన్సిలర్ పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్ మరియు పెదిరిపాటి ప్రవీణ్ గౌడ్ 11 వ వార్డు అధ్యక్షులు దొడ్డి పెంటయ్య .కొండ దర్శన్. రాచమల్ల సురేష్. కొండ శంకర్. బతుకు మహేష్ . విశ్వనాథం. రాజు .పి రమేష్ .నాగరాజ్ . దర్శన్ .నిరంజన్ .రవి .ప్రసాద్ ఆర్ రమేష్ .ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది



## విద్యుత్ ప్రమాదాల పట్ల సిబ్బంది,ప్రజలు అప్రమత్తంగా ఉండాలి....

### జిల్లా విద్యుత్ అధికారి నరేష్..... సిబ్బందికి సేఫ్టీ జాకెట్స్ పంపిణీ.



మరిపెడ(గౌతమ్ న్యూస్): విద్యుత్ ప్రమాదాల పట్ల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ మహబూబాబాద్ జిల్లా అధికారి నరేష్ అన్నారు. డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్ ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం తొర్రుర్ డివిజన్ పరిధిలోని డోర్నకల్ నియోజక వర్గంలోని మరిపెడ, చిన్నగూడూరు, దంతాల పల్లి, నర్సింహుల పేట మండలాలకుచెందిన విద్యుత్శాఖ ఓ అండ్ స్టాఫ్ తో విద్యుత్ ప్రమాదాల పై ,పొలం బాట ,విద్యుత్ అంతరాయల కార్యక్రమాలపై అవగాహన కల్పించారు.మరిపెడ పట్టణం లో ఓ ఫంక్షన్ హాలులో జరిగిన సమావేశంలో ఎస్ఈ పాల్గొని మాట్లాడారు.విద్యుత్ సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించి. తగిన సూచనలు,ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు గురించి వివరించారు.విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండాచూడాలన్నారు.విద్యుత్ సిబ్బంది గ్రామ గ్రామానా రైతులకు, ప్రజలకు విద్యుత్ ప్రమాదల జరగకుండా జాగ్రత్తలు తీసుకునే విధంగా సూచనలు చేస్తూ అవగహన కల్పించాలన్నారు. అనంతరం సిబ్బందికి సేఫ్టీ జాకెట్స్ లను అందజేశారు. మరిపెడ లో పొలం బాట కార్యక్రమంలో రైతుల తో కలసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రుర్ డి ఈ మధు సుధన్,మరిపెడ సబ్ డివిజన్ ఎడిఈ లోక్ నాద్ రెడ్డి,నెల్లికుదురు ఏడిఈ పాపిరెడ్డి,ఏఈ లు,సబ్ ఇంజనీర్లు ,సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్లు, లైన్ ఇన్స్పెక్టర్లు, లైన్ మెన్లు,ఏఎల్ఎంలు,జె ఎల్ఎంలు విద్యుత్ సిబ్బంది,పాల్గొన్నారు.

## మార్కెట్ వైఎస్ ఛైర్మన్ హరిబాబును సన్మానించిన ముదిరాజ్ సంఘం



ఖానాపురం ,(గౌతమ్ న్యూస్): కాంగ్రెస్ ఖానాపురం మండల పార్టీ అధ్యక్షుడు శాకమూరి హరిబాబు నూతనంగా నర్సంపేట మార్కెట్ వైఎస్ ఛైర్మన్ గా ఎన్నికైనా సందర్భంగా కొత్తూరు ముదిరాజ్ సంఘం అద్వర్యంలో సన్మానించి శు భాకాంక్షలుతెలిపారు.ఈకార్యక్రమంలో కొత్తూరు ముదిరాజ్ కుల సంఘం పెద్ద మనుషులు చిరుత చంద్రయ్య,దొంతరాతబోయినఎల్లయ్య, అధ్యక్షులు పోలు రంజిత్,కార్యదర్శి అన్నబోయిన శ్రీకాంత్,బొళ్ళ బిక్షపతి,గాదరబోయినయాకయ్య, ప్రభాకర్,నీరటి యాకయ్య, చిరుత ప్రశాంత్, తదితరులు పాల్గోన్నారు .

# నర్సంపేటలో హర్ గర్ తిరంగ్ కార్యక్రమం



నర్సంపేట(గౌతమ్ న్యూస్): ఎన్నో వేల మంది స్వాతంత్ర సమర యోధుల పోరాట ప్రాణత్యాగాలా ఫలితమే మన ఈ స్వేచ్ఛ జీవితం అని బీజేపీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు ,4వ వార్డ్ కౌన్సిలర్ శీలం రాంబాబు గౌడ్ అన్నారు.బిజెపీ అద్వర్యంలో నర్సంపేటలో హర్ గర్ తిరంగా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా శీలం రాంబాబు మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారు (జనవరి 23, 1897) జన్మించినారు భారత స్వాతంత్ర్య సమరయోధుడు, సాయుధ పోరాట యోధుడు అని బిరుదు సుభాష్ చంద్రబోస్ మాత్రం సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్టవచ్చునని నమ్మి, అది ఆచరణలో పెట్టిన వాడు. ఇతని మరణం ఇప్పటికీ ఒక రహస్యంగా మిగిలిపోయింది. దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయులు సుభాష్ చంద్రబోస్ గారి విగ్రహాల పరిసరాల ప్రాంతాలను శుభ్రం చేసి ఆ మహనీయుల విగ్రహాలకు పాలతో శుద్ధి చేసి పూల మాలల తో నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో.... వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కంభంపాటి పుల్లారావు, వరంగల్ జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులు బానోత్ వీరన్న, 17వ వార్డు కౌన్సిలర్ బోడ గోల్య నాయక్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శులు కొంపెల్లి రాజేందర్, గూడూరు సందీప్, వరంగల్ జిల్లా ఎస్సీ మోర్చా కో కన్వీనర్ కూనమల్ల పృథ్వీరాజ్, సీనియర్ నాయకులు పొదిల్ల రామచందర్, నూనె రంజిత్, రామగిరి యాదగిరి, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు మల్యాల సాంబమూర్తి ఠాకూర్ శివాంజన్ సింగ్ ఠాకూర్ విజయ్ సింగ్, చిలుక కుమార్, రాజ్ కుమార్ కేశపాక బాబు యువ మోర్చా పట్టణ అధ్యక్షులు అచ్చుదయాకర్, భానోత్ రాజేందర్, సోషల్ మీడియా నర్సంపేట ఇన్చార్జి సామల ప్రవీణ్ కుమార్, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు తౌటం నిశాంత్, నాగేందర్,మధ్యల నరేష్ యువ మోర్చా నాయకులు చిలువేరు అన్వేష్ కుసుమ భవాని శంకర్ సతీష్ రాకేష్ సాయి పిట్టా అశోక్ తదితరులు పాల్గొన్నారు.

### యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

## నేడు మెగా రక్తదాన శిబిరం




వరంగల్(గౌతమ్ న్యూస్): యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో ఆగష్టు13 మంగళవారం రోజున " ప్రపంచ అవయవదాన దినోత్సవం ( వరల్డ్ ఆర్గాన్ డొనేషన్ డే ) సందర్భంగా , అవయవదానం పై అవగాహన కార్యక్రమం , తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నాం. ఈ రక్తదాన శిబిరం ఉదయం :- 9:00 గంటల నుండి మధ్యాహ్నం 2:30 నిమిషాల వరకు , ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ సుబేదారి , హనుమకొండలో నిర్వహిస్తున్నాము. ఆలకిద్దాం , ఆలోచిద్దాం , ఆచరిద్దాం , ఆదుకుందాం . జీవిస్తూ.. రక్తదానం చేద్దాం ! , ప్రాణదానం కల్పిద్దాం !! , మరణిస్తూ .. నేత్రదానం చేద్దాం ! , ఇద్దరి అందులకు చూపునిద్దాం !! , శరీరదానం చేద్దాం ! , వైద్య విద్యకు తోడ్పడుదాం !! , " బ్రెయిన్ డెడ్ తో అవయవదానం చేసి అభాగ్యులకు ప్రాణం పోద్దాం !! ".రక్తదానం చెయ్యండి ! , ప్రాణదాతలు అవ్వండి !! . వయస్సు :- 18 - 60 సంవత్సరాల మధ్య వయసు ఉన్న స్త్రీ , పురుషులు ఎవరైనా బరువు :- 50 కేజీల కంటే ఎక్కువ బరువు కలిగి , ఆరోగ్యంగా ఉన్నవారు , ప్రతి 3 నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చును. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు ప్రతి 15 రోజులకు ఒకసారి రక్తం ఎక్కించుకోవాలి . లేదంటే వారు చనిపోయే ప్రమాదం ఉంది. స్వచ్ఛందంగా అవయవదానం , రక్తదానం చేయాలనుకునే రక్తదాతలు బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) 9490115105 , కొత్తకొండ అరుణ్ కుమార్ 9666109108 , బొట్టు కమలాకర్ 9951751796 , గజ్జెల సుమన్ 9494804438 , అలువల పృథ్వి 7993997791 , ఉప్పరపల్లి రాజ్ కుమార్ 9032714136 , మునిగాల రాంప్రసాద్ 9959966257 , ఎస్.కె ముస్తఫా 8639865411 , ఊరటి రవికుమార్ 9885795510 ఫోన్ నెంబర్లకు కాల్ చేసి పేరు నమోదు చేసుకోగలరు.




## "గ్రీవెన్స్ డే" లో జిల్లా ఎస్పీ కి తమ సమస్యలను తెలుపుకున్న భాదితులు

### జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా ఈ రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఎస్పీ కార్యాలయానికి వివిధ రకాల సమస్యలతో వచ్చిన భాదితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అట్టి సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులు తక్షణమే విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేకూర్చాలని ఆదేశించారు.ఈ రోజు ఇట్టి కార్యక్రమంలో మొత్తం 07 గురు భాదితులు ఎస్పీ ని స్వయంగా కలిసి తమ సమస్యలను తెలుపుకున్నారు.ఇందులో నలుగురు భాధితులు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో తమ ఫిర్యాదుల మేరకు నమోదైన కేసులలో జాప్యం జరగకుండా విచారణ జరిపించి తమకు న్యాయం చేకూర్చాలని కోరుతూ కేసుల వివరాలను ఎస్పీ గారికి తెలియజేసారు.ఒక భాధితురాలు తనను,తన పిల్లలను గత మూడు సంవత్సరాలుగా తన భర్త పట్టించుకోవడం లేదని,తమకు న్యాయం చేయాలని కోరారు.మరో ఇద్దరు భాధితులు ఇటీవల తమ ఇండ్లలో జరిగిన దొంగతనం కేసుల విషయమై దొంగలను పట్టుకుని పోగొట్టుకున్న తమ సొత్తును తమకు అందేవిధంగా చేసి తమకు న్యాయం చేకూర్చాలని కోరారు.ఈ ఏడుగురు బాధితులు విషయంలో వెంటనే విచారణ చేపట్టి భాధితులకు న్యాయం చేకూర్చాలని సంభంధిత అధికారులకు ఎస్పీ ఆదేశించారు.

## తీజ్ నిమర్జనం

### గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి. హతిరామ్ నాయక్



టేకులపల్లి మన (గౌతమ్ న్యూస్): కొత్తతండ గ్రామం బొమ్మనపల్లి టేకులపల్లి మండలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో తీజ్ నిమర్జనం కార్యక్రమం జరిగింది. ఈ తీజ్ పండుగ బంజారా సమాజంలో పెళ్ళి కానీ అమ్మాయిలు తండా నాయకుని సహాయంతో పుట్ట మట్టి లో గోధుమలు విత్తి 9 రోజులు ఉపవాసం ఉండి నీరు పోసి సేవాలాల్ మహారాజ్ మేర మ్మ తల్లికి పూజా చేసి పంటలు బాగా పండాలని అందరూ ఆరోగ్యంగా ఉండాలని 9 రోజులు ఆట పాటలతో బంజారా నృత్యాలు చేస్తూ ఆనందంగా గడిపి 9వ రోజు తీజ్ కడావ్ చేసి వాగులో నిమర్జనం చేస్తారు ఈ కార్యక్రమం లో తండా నాయకులు భవసింగ్ నాయక్, ఖీమా నాయక్ , శ్రీను, లచ్చిరామ్, ప్రేమ్, రవి, మహిళలు యవతి యువకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మికులకు 12 వేల ఆర్థిక సహాయం అందించాలి

### వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పణ



సూర్యపేట(గౌతమ్ న్యూస్): గత నవంబర్ లో జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికల ప్రచారం సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు రెమిడాల రాజు ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం నాడు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన అనంతరంవారు మాట్లాడుతూ... భూమిలేని వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తావని నేటి ముఖ్యమంత్రి నాటి ఎన్నికల సభలో హామీ ఇచ్చి ఉన్నారని, ఇండ్లు లేని వ్యవసాయ కార్మికులను గుర్తించి ఇళ్ల స్థలంతో పాటు ఇంటి నిర్మాణ కొరకు ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేస్తామని హామీ ఇచ్చి ఉన్నారని, గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డుకు నోచుకోడి నిరుపేదలను గుర్తించి కార్డులు ఇస్తామని, మునిసిపల్ కేంద్రాల్లోనూ మరియు కార్పొరేషన్లలోను ఉపాధి హామీ పథకాన్ని కొనసాగిస్తామని అనేక హామీలు ఇచ్చి ఉన్నందున వాటి అమలుకై ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ఇచ్చిన హామీలను అమలు చేయాలని అలాగే పెండింగులో ఉన్న ఉపాధి హామీ కూలీల బిల్లులు వెంటనే విడుదల చేయాలని వారుడిమాండ్ చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని ఎత్తి వేసేందుకు అన్ని రకాల ప్రయత్నాలను చేస్తున్నదని, ప్రతి బడ్జెట్లో నిధులు కోత విధిస్తూ, పథకాలు ఎత్తి వేసేందుకు అనేక కొర్రీలుపెడుతూ.... రాక్షస ఆనందం పొందుతున్నదని, సంవత్సరానికి ?200 రోజులు పని కల్పించి రోజుకు 700 రూపాయలు వేతనంఇవ్వాలని అందుకు తగు బడ్జెట్లో కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు కార్యక్రమములో జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యుడు బూర వెంకటేశ్వర్లు, మీసాల శీను రడపగ మహేష్ ఎడ్ల సైదులు, సత్యవతి వెంకటమ్మ ఆర్ సత్యం పాల్గొన్నారు

# కంటి తుడుపు సహాయం కన్నీటి గాదను తీర్చలేదు

### మొక్కుబడి ఆర్థిక సాయం తో జీవితాలు మారుతాయా!!

### ఎక్కడ చూసినా ఏముంది ప్రయోజనం శూన్యం!!

### ప్రభుత్వం మారినా మారని దుస్థితి!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): ఎన్ని ప్రభుత్వాలు మారిన కడు పేద ప్రజల కడుపునిండా అన్నం పెట్టలేని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ దేశంలో ఎన్నికలు వస్తే చాలు మాయమాటలతోనా అధికారంలోకి రావడం ఇచ్చిన హామీలను విస్మరించడం,ఆ తర్వాత ఆ పార్టీకి చెందిన వెనక ఒక్క ఓటు లేని నాయకులను నమ్మి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల సంక్షేమాని కష్టాలను నష్టాలను కన్నీటి గాథలను విస్మరిస్తున్నారని ఎక్కడ చూసినా పదేపదే ఆరోపణలు వస్తున్నప్పటికీ ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు, గత అసెంబ్లీ ఎన్నికల్లో , ఎన్నికల్లో ఈ రాష్ట్రంలో గత ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాలపాటు ఈ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలించింది, ప్రజల్లో విశ్వాసం




కోల్పోయిన ఆ ప్రభుత్వానికి ప్రజలు 2023 ఎన్నికల్లో గుణపాఠం చెప్పారు, తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టారు ఇదే విధంగా కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ భారతదేశ పేరుతోన ఈ భారతదేశాన్ని సుదీర్ఘంగా చరిత్రలో లేనివిధంగా పాదయాత్ర ద్వారా రెండు నెలల పాటు నిర్విరామంగా పాదయాత్ర చేసినప్పటికీ దేశ ప్రజలు, కేంద్రంలో కూడా భారతీయ జనతా పార్టీకి ప్రజలు మూడోసారి అధికారం కట్టపెట్టారు, అంతా బాగున్నప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో రెండు పర్యాయాలు పరిపాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పు చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్ర అప్పును బయటపెట్టి ప్రజలకు వివరించండి, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల సమయంలోనే ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఇప్పటివరకు ఈ రాష్ట్రం ఎంత అప్పు చేస్తున్న సంగతి ప్రభుత్వం ప్రకటించిన లెక్కల ప్రకారం తెలుస్తుంది, గత ప్రభుత్వం అప్పు చేస్తే ఈ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం కూడా అప్పు చేస్తుందని విమర్శలు కూడా ఉన్నాయి, అప్పుల రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అప్పులు గత ప్రభుత్వ అప్పులను ఎవరు చెల్లించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు, ఈ అప్పల పైన గత టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు, టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఊహించని హామీలను తెలంగాణ రాష్ట్ర ప్రజలకు గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన మాట వాస్తవం, కానీ ఆ పథకాల అమలు కావడానికి కావలసిన నిధులు ఏ విధంగా వస్తాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారు, ఇప్పటికే ఈ రాష్ట్రం అప్పుల రాష్ట్రంగా ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అప్పు చేయకుండా ఈ రాష్ట్రాన్ని ఈ రాష్ట్ర ప్రజలను ఏ విధంగా కాపాడుతుందని ఎక్కడ చూసినా విమర్శలు ఆరోపణలు వస్తున్నాయి, రైతు రుణమాఫీలో కోసం 31 వేల కోట్ల రూపాయలు నిధులు అవసరం ఉంటుందని చెప్పిన ప్రభుత్వానికి ఈ నిధులు ఏ విధంగా వస్తున్న సంగతి బయట పెట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు, అంతేకాక రైతు భరోసా పథకంలో గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలను బయట పెట్టిన ప్రభుత్వం ఈ పథకాన్ని ఎప్పుడు ఏ సమయంలో అమలు చేస్తుంది అని రైతులు ప్రశ్నిస్తున్నాను, రైతు భరోసా పథకానికి ఎకరాకు 7500 చొప్పున యాసంగి పంటకు 15 వేల కోట్లు , వానాకాలం ఖరీఫ్ సీజన్ కు 15 వేల కోట్లు మొత్తం 30 వేల కోట్ల రూపాయలు అవసరం ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం అందుకే రైతు భరోసాలో కోతలు విధించడానికి కాలయాపన చేస్తుందని విమర్శలు కూడా వస్తున్నాయి, వీటితోపాటు ఆరు గ్యారెంటీ పథకాలు ఇప్పటివరకు అమలు కానీ మహిళలకు 2500 పథకం మహిళలకు చేయుట పథకం, 500 కు గ్యాస్ సిలిండర్ తో పాటు ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల సహాయానికి నిధులను ఈ ప్రభుత్వం ఏ విధంగా జమ చేస్తుందో రాబోయే రోజుల్లో బయటపడుతుంది, కేవలం స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆగమేఘాల మీద 2 లక్షల రుణమాఫీ పేరుతో నా ప్రభుత్వం చాలీచాలని నిధులను విడుదల చేసి ఎన్నికలకు పోవడానికి సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తుంది, ఇప్పటికే ఖరీఫ్ సీజన్ పూర్తిగా కావస్తు మళ్లీ 2024 యాసంగి సీజన్ కు రైతులు సిద్ధమవుతున్న తరుణంలో ఈ ప్రభుత్వం రైతు భరోసా నిధులను ఎప్పుడు విడుదల చేస్తుందని రైతులు డిమాండ్ చేస్తున్నారు, వీటితోపాటు ఇచ్చిన హామీలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప మిగతా సంక్షేమ పథకాలు ఇప్పటికి అమలు కాలేదని మహిళలకు ఉచిత పశుప్రాయాణంలో కూడా రాష్ట్రంలో ప్రజల్లో వ్యతిరేకత ఉన్న సంగతి ప్రభుత్వం గుర్తించాలని ప్రజలు కోరుతున్నారు, ఈ పథకాలు ఏ విధంగా ఉన్నప్పటికీ ఒకరి బాధ ఒకరికి ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీలో మాత్రం పదవుల కోసం 10 సంవత్సరాల నుంచి పాకులాడుతున్న కిందిస్థాయి చోట మోట నాయకులు ఎప్పుడూ నాకు కార్పొరేషన్ పదవి వస్తుందని ఆశిస్తున్నాను, ఆకలి రాష్ట్రంలో పదవుల నాయకుల ఆకలి అర్ధనాథాలు కాంగ్రెస్ ను వెంటాడుతున్నాయి, కాంగ్రెస్ పార్టీలో పని చేసిన ప్రతి ఒక్కరిని గుర్తిస్తూ పదవులు ఇస్తామని ముఖ్యమంత్రి స్వయంగా బహిరంగ సభలో ప్రకటించిన నేపథ్యంలో అందరు కూడా కాంగ్రెస్ పార్టీలో పదవుల కోసం పాకులాడుతున్నారు,ఈ రాష్ట్రంలో ఇప్పటికే లోటు బడ్జెట్ ఆర్థిక స్థితి దిగజారిపోయిన పరిస్థితుల్లో కార్పొరేషన్ పదవులు వాళ్ళ జీతభత్యాలు, ప్రస్తుత ఎమ్మెల్యేలు మంత్రులు, ప్రభుత్వ ఖర్చులు ఏ విధంగా ఈ ప్రభుత్వం చెల్లిస్తుందని అందరిలో అనుమానం నెలకొన్నది అసలు విషయాని ప్రభుత్వం బయట పెట్టకుండా ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా అష్ట కష్టాలకు, గురవుతుంది, మొత్తం మీద ఏ ప్రభుత్వం మారిన అంతా ఒకటే ప్రజలు నట్టేట మునగ తప్పదు ప్రజల కష్టాలను కన్నీటి గాథలను తీర్చే ప్రభుత్వాలు ఈ దేశంలో ఈ రాష్ట్రంలో ఏ రోజు కూడా పని చేయలేవు అని కూడా ప్రజలు ఇప్పటికీ విశ్వసిస్తున్నారు, తెలంగాణలోని 119 నియోజకవర్గాలలో ఎవరు ఏ విధంగా చనిపోయిన మొక్కుబడిగా ఐదు నుంచి పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేసి ఆదుకుంటున్నామని ఆయన నియోజకవర్గ ఎమ్మెల్యేలు, మంత్రులు, పార్లమెంటు సభ్యులు ప్రచారం ఆర్భాటంగా చేస్తున్న సంగతి కూడా ప్రజలు గమనిస్తున్నారు ఈ విధంగా, ప్రతి విషయాన్ని ప్రజలు గమనిస్తున్న ప్రజల నాడిని ప్రభుత్వం ఎప్పటికప్పుడు గమనించాలని కూడా ప్రజలు కోరుతున్నారు, రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలను మార్పు కోరుతూ తెలుగు రాష్ట్ర ప్రజలు ఈ ప్రభుత్వాలపైన నమ్మకం పెట్టుకున్నారు, ఆంధ్రప్రదేశ్ లో వైయస్ జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని కుప్పకూల్చి, చంద్రబాబు నాయుడు ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చారు, అదే తంతు తెలంగాణలో కూడా కేసీఆర్ నియంత పోకడ మంత్రుల తీరు శాసనసభ్యుల వ్యవహార శైలి ఎంత అభివృద్ధి చేసినా కూడా ఈ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని అంతం వందిస్తూ కాంగ్రెస్ పార్టీకి పట్టా కట్టారు, కానీ ఈ రెండు ప్రభుత్వాలు రెండు తెలుగు రాష్ట్రాల్లో రాబోయే 2029 సంవత్సరంలో జరిగే ఎన్నికల వరకు ప్రజల్లో విశ్వాసం విధేయత పొందాలంటే పరిపాలన చక్కపెట్టుకుంటూ కింది స్థాయి నాయకులను దూరం పెట్టి ప్రభుత్వాని ఓట్లు వేసిన ప్రజలకు సేవలు అందించాలని, అసలైన ఓటర్లను గుర్తించి వాళ్ళ సమస్యలను వాళ్ళ కష్టాసుఖాలలో భాగం పంచుకోవాలని ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు మధ్య దళారులు బ్రోకర్ నాయకులను మాటలు వినకుండా పరిష్కరించాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు, కానీ ఎవ్వరిని చెప్పిన గత ప్రభుత్వం అవలంబించిన విధానాలు ఈ ప్రభుత్వం కూడా అవలంబిస్తుందని ఇప్పటికే ప్రజల్లో ఆరోపణలు వస్తున్నాయి, పదవుల కోసం ఏమి తెలవని రాజకీయ నాయకులు కద్దర్ చొక్కా ధరించి కార్పొరేషన్ చైర్మన్ పదవుల కోసం కోసం పాకులాడుతున్నారని విమర్శలు వస్తున్నాయి, కొంతమంది స్వార్థం కోసం పనిచేస్తున్నారని అలాంటి నాయకులను రాబోయే ఎన్నికల్లో ప్రజాక్షేత్రంలో ప్రజల తిరుగుబాటు తప్పదని ప్రజలు ఇప్పటికే కోడై కూత కూస్తున్నారు, ఎప్పుడు బుద్ధి వస్తుందని ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని మొక్కుబడి ఆర్థిక సహాయాలు మాయ మాటలు, తప్పుడు హామీలు, నిధుల విడుదల, తదితర అనేక హామీలను ప్రజలను మోసచేయకుండా ఉన్నది ఉన్నట్లు చెప్పాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు, ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పుడు ప్రతి నియోజకవర్గానికి ఏ విధంగా నిధులు వస్తాయో ఇచ్చిన హామీలకు నిధులు ఏ విధంగా వస్తాయి అని ఇప్పటికే ప్రజలు చర్చించుకుంటున్నాం, దీనికి కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు, ఈ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి మరో రెండు మూడు నెలల్లో సంవత్సర కాలం పూర్తి కావస్తుంది అయినా నియోజకవర్గాలలో గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి పనులు సంక్షేమ పనులు భవన నిర్మాణాలను, ప్రారంభోత్సవాలు చేయడం తప్ప కొత్త పథకాలకు శ్రీకారం చుట్టలేదని ప్రజలంటున్నారు, మరో సంవత్సర కాలం అయినా కూడా నియోజకవర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఏ మేరకు నిధులు మంజూరు చేస్తుందో ఏ విధంగా అభివృద్ధి జరుగుతుందో తేటతెలం



కానుంది, నిధుల కొలిమితో ఈ రాష్ట్రం ఏ విధంగా అభివృద్ధి సాధిస్తుందని సంగతి కూడా బయటపడుతుంది, అందుకే ప్రతిపక్ష పార్టీలు గోడమీద పిల్లి లాగా సమయం కోసం వేచి చూస్తున్నారు, అంత అనుభవం కలిగిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు మంత్రులు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఏ విధంగా అమలు అవుతాయని సంగతి పదే పదే ప్రశ్నించారు, ఇదే కోవలో కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ గత పది సంవత్సరాల కాలం నుంచి బిజెపి పాలిత ప్రాంతా రాష్ట్రాలకు మాత్రమే నిధులను కేటాయించి తెలంగాణ పట్ల వివక్షత చూపిస్తున్న సంగతి టిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాల కాలం పాటు చెప్పలేని ఆరోపణలు చేసిన కూడా కేంద్రంలోని బిజెపి ఈ రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని బహిరంగంగా ప్రచారం చేసింది, అయినా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినా కూడా బిజెపి తెలంగాణ పట్ల ఎందుకు గత బడ్జెట్లో అనుకున్న మేర నిధులు కేటాయించలేదని కాంగ్రెస్ మంత్రులు పార్లమెంటు సభ్యులు ఆరోపణలు చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పెదవెవిన పెట్టి మౌనంగా సమాధానం చెప్పకుండా దాటా వేస్తున్నారు, మీ తెలంగాణలో బిజెపి ప్రభుత్వం లేకపోయినా ప్రజలు గత పార్లమెంటు ఎన్నికల్లో 8 మంది పార్లమెంటు సభ్యులను గెలిపించి పార్లమెంటు పంపించారు, అసెంబ్లీ ఎన్నికల్లో కూడా బిజెపి పార్టీ ఈ తెలంగాణ రాష్ట్రంలో పుంజుకున్నది, అయినా కూడా తెలంగాణ పట్ల బిజెపి ప్రభుత్వం వివక్షత కుట్రపూరితమైన పని చేస్తుందని చెప్పడంను సందేశం లేదు, కక్షలు రాజకీయ కుట్రలతో సంబంధం లేకుండా రాష్ట్రాలకు రావాల్సిన నిధులను కేంద్ర ప్రభుత్వం ఎందుకు గత పది సంవత్సరాల నుంచి ఇవ్వడం లేదని సంగతి తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు, ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్రానికి రాజ్యాంగబద్ధంగా రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని లేకపోతే భారతీయ జనతా పార్టీ తెలంగాణలో పూర్తిగా కనుమరుగై ప్రమాదం ఉందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు,

# జిల్లా విద్యాశాఖాధికారి సర్క్యులర్ ను బేఖాతర్ చేస్తున్న ప్రయివేట్ పాఠశాలలు

### టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్



మానుకోట జిల్లా(గౌతమ్ న్యూస్): జర్నలిస్ట్ ల పిల్లల స్కూల్ ఫీజురాయితీ అంశంలో సహకరించాలి. పెద్దమనసుతో స్పందించి, పేద, మధ్యతరగతి జర్నలిస్ట్ ల పిల్లల చదువులకు అండగా నిలవాలని జిల్లాకలెక్టర్ కు అభ్యర్థన. జిల్లావ్యాప్తంగా జర్నలిస్ట్ ల ఇంటిస్థలాల సమస్య పరిష్కారంపై ప్రత్యేకదృష్టి సారించాలని మహబూబాబాద్ జిల్లాకలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ను కలిసిన టియుడబ్ల్యూజే (ఐజేయు) ప్రతినిధిబృందం. జర్నలిస్ట్ సంఘాల విజ్ఞప్తుల మేరకు, జిల్లాకలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాలతో మహబూబాబాద్ జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రయివేటు విద్యాసంస్థలలో జర్నలిస్ట్ ల పిల్లలకు ఫీజురాయితీ ఇవ్వాలని జిల్లావిద్యాశాఖాధికారి సర్క్యులర్ విడుదల చేసినప్పటికి, కొన్ని ప్రయివేట్ పాఠశాలలు మినహా జిల్లాలోని చాలా పాఠశాలల యాజమాన్యులు కనీసం ఆ సర్క్యులర్ ను పట్టించుకోవడంలేదు..!! దీనిపై స్పందించిన టియుడబ్ల్యూజే(ఐజేయు) ప్రతినిధిబృందం కలెక్టరేట్ లో మహబూబాబాద్ జిల్లాకలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ను కలిసి జిల్లావ్యాప్తంగా జర్నలిస్ట్ లు ఎదుర్కుంటున్న ఇబ్బందిని వివరించింది. టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ జర్నలిస్ట్ ల సమస్యను జిల్లాకలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కు వివరించగా, వారు సానుకూలంగా స్పందించారు. పెద్దమనసుతో స్పందించి జర్నలిస్ట్ ల పిల్లలకు జిల్లాలోని అన్ని ప్రయివేట్ విద్యా సంస్థలలో ఫీజురాయితీ అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని, ప్రయివేట్ విద్యాసంస్థలకు ఆదేశాలు ఇవ్వాలని ఈ సందర్భంగా కలెక్టర్ ను కోరడం జరిగింది. మహబూబాబాద్ జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లోనూ జర్నలిస్ట్ లు ఇంటిస్థలాల కోసం ఎదురుచూస్తున్నారని, జర్నలిస్ట్ లకు ఇంటిస్థలం, పక్కాగృహం అందజేసేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ను ప్రతినిధిబృందం సభ్యులు అభ్యర్థించారు. ఈ మేరకు టియుడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లాకమిటీ పక్షాన జిల్లాకలెక్టర్ కు వినతిపత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, జిల్లాప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ రామవరం మాజీ బ్రాంచి కార్యదర్శి మెరుగు ఐలయ్య మృతికి నివాళులర్పించిన

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని, జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని సింగరేణి కార్మిక ప్రాంతం రామవరం పట్టణంలోనీ 6 వ వార్డుకు చెందిన సిపిఐ రామవరం మాజీ బ్రాంచి కార్యదర్శి, సీనియర్ నాయకులు మెరుగు ఐలయ్య పార్థివ దేహానికి పార్టీ జెండా కప్పి నివాళులు అర్పించినా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, సిపిఐ మున్సిపల్ కౌన్సిలర్లు కంచర్ల జములయ్య, యూసఫ్,మాచర్ల శ్రీనివాస్,పిడుగు శ్రీను, బోయిన విజయ్ కుమార్, సిపిఐ, ఎఐటియుసి నాయకులు ఎస్.కె.ఫహీం, బరిగెల భూపేష్, ఎస్.కె ఖయ్యూం, పెయ్యాల రంగారావు,డి. గురుమూర్తి, హనీఫ్, కొరిమి సురేష్ , అల్లకొండ సాయిలు, దామెర్ల రాంబాబు,రసూల్, శివ, మజ్జిగ రణధీర్,రమేష్ , మొయినుద్దీన్, కాజా, షరీఫ్ తదితరులు ఉన్నారు.

# తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా



### చిలుక మారి వెంకటేశ్వర్లు

మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం 33 జిల్లాల పర్యటనలో భాగంగా మహబూబాబాద్ జిల్లా పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో వెంకటేశ్వర బజార్ పద్మశాలి భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు కమ్మర్తపు మురళి మాట్లాడుతూ ఈ సంఘం గత 62 ఏళ్ల కిందనే పుట్టిందని ఈ సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ నారాయణగూడ లోనే రివర్స్ వెల్ఫేర్ ట్రస్ట్, ఈ సంఘం పేరుతో కొన్ని కొన్ని విద్యాలయాలు, తెలంగాణలోని కొన్ని దేవాలయాల వద్ద ఈ ట్రస్ట్ ఏర్పాటు చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సంఘం నుండి సభ్యత్వం కొరకు ఎటువంటి రుసుము వసూలు చేయమని, కుల నిరుపేదలకు మన సంఘం తరపునుండి గుర్తింపు కార్డు ఇవ్వడంతో పాటు వరంగల్ ఖమ్మం హైదరాబాద్ జిల్లాలతో పాటు తెలంగాణ 33 జిల్లాల్లో మా వంతుగా ఆసుపత్రికి వెళ్లిన ఉచితంగా వైద్యం అందించే ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. రాజకీయంగా ఆర్థికంగా ఎదిగే విధంగా తమ సహాయ సహకారాలు అందిస్తామని, ఏ చిన్న సమస్య ఉన్న నేను వెంటనే నా వంతుగా సమస్యను పరిష్కరిస్తానని, ఇంత అనతి కాలంలోనే ఈ కార్యక్రమానికి ఇంత పెద్ద ఎత్తున హాజరైన మన కుల బాంధవులు మరోసారి ధన్యవాదాలు తెలుపారు. ఈ కార్యక్రమం అనంతరం మహబూబాబాద్ జిల్లా నుండి తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా చిలక మారి వెంకటేశ్వర్లకు నియామక పత్రం అందజేసిన అనంతరం శాలువాతో సన్మానించి పుష్ప గుచ్ఛం అందించి కుల పెద్దలు, బంధువులు, స్నేహితులు శుభాకాంక్షలు తెలిపారు.

# ఏఐఎస్ఎఫ్ పోరాటాల పురిటి గడ్డ

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో మరియు ఆల్ ఇండియా స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఏఐఎస్ఎఫ్ పోరాటాల త్యాగాల చరిత్ర ఉందని ఏఐఎస్ఎఫ్ వనపర్తి జిల్లా ఇన్చార్జి జె, రమేష్ జిల్లా విద్యార్థి సంఘం మాజీ నాయకులు గోపాలకృష్ణ అన్నారు. వనపర్తి అంబేద్కర్ చౌక్ లో ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. 1936 ఉత్తరప్రదేశ్ లక్నోలో ప్రేమ్ నారాయణ భార్గవ్,బబృద్దీన్ విద్యార్థి నేతలు దేశ విముక్తికి పోరాడే సంకల్పంతో ఏఐఎస్ఎఫ్ను ఏర్పాటు చేశారన్నారు. దేశంలో ఏర్పడిన తొలి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అన్నారు. మహమ్మద్ అలీ జిన్న అధ్యక్షతన జరిగిన ఏఐఎస్ఎఫ్ తొలి సభలో నెహ్రూ ప్రసంగించారని, మహాత్మా గాంధీ, రవీంద్రనాథ్ ఠాగూర్ సందేశాలు పంపారన్నారు. భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, రాజ్ గురు ,సుఖదేవ్ లో స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తితో ఏఐఎస్ఎఫ్ పోరాడిందని పలువురు విద్యార్థి నాయకులు,అమరులయ్యారన్నారు.విశాఖ ఉక్కు- ఆంధ్రుల హక్కు నినాదంతో ఏఐఎస్ఎఫ్ జరిపిన పోరాటంలో 32 మంది విద్యార్థి నాయకులను కోల్పోయింది అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన మలిదశ ఉద్యమంలో వీరోచిత పోరాటం చేసిందన్నారు. చదువుతూ పోరాడు-చదువుకై పోరాడు నినాదంతో ఏఐఎస్ఎఫ్ విద్యార్థుల కోసం,పనిచేస్తోందన్నారు. శాస్త్రీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా, బిజెపి ప్రభుత్వం విద్యను కాషాయీకరించే కుట్ర చేస్తోందన్నారు.విద్యా హక్కు చట్టం అమలుకు పలు పోరాటాలు చేపట్టిందన్నారు. నాణ్యమైన శాస్త్రీయ విద్య, పేద విద్యార్థులకు హాస్టళ్లు, స్కాలర్షిప్లు, పలు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని పోరాటం చేస్తోందన్నారు. రాష్ట్రంలో గత ఆరేళ్లుగా ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లను గత ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిందని విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు యాజమాన్యాలతో ఎదుర్కొంటున్నారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. పాఠశాల, కళాశాలల భవనాలు, హాస్టల్ భవనాలు, ఉపాధ్యాయులు లెక్చరర్లు ల్యాబ్ లో కొరత ఉందన్నారు. మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. విద్యార్థుల కోసం పనిచేస్తున్న ఏఐఎస్ఎఫ్ లో విద్యార్థులు చేరి సమస్యల పరిష్కారానికి పోరాడాలన్నారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు జే నరేష్, డివిజన్ కార్యదర్శి వంశీ, చంద్రశేఖర్, మహేష్, మోహన్, విష్ణు, అశోక్, రాము, రాంబాబు, శివ యాదవ్ పెద్ద సంఖ్యలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు,







# ప్రభుత్వ సహకారంతో కిన్నెరసానిని జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దుతాం

### కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.
### రాష్ట్ర మంత్రుల తో కలిసి కిన్నెరసాని ప్రాజెక్టు, బడ్జెట్ హెటలును సందర్శించిన ఎమ్మెల్యే కూనంనేని.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : భద్రాచలం పుణ్యక్షేత్రం, కిన్నెరసాని పర్యాటక కేంద్రాన్ని సందర్శించేందుకు రాష్ట్ర నలుమూలలనుంచి వచ్చే వారికి, జిల్లా ప్రజలకు కార్పొరేట్ స్థాయి సౌకర్యాలతో ప్రభుత్వ ఆధ్వర్యంలో బడ్జెట్ హెటల్ (హరిత హెటల్) నిర్మించాలన్న నా ఆలోచనే ఇల్లందు క్రాస్



రోడ్డులో సిద్ధమవుతున్న బడ్జెట్ హెటల్ అని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం ఎంపీ



రామసాయం రఘురాం రెడ్డితో కలిసి సోమవారం పాల్వంచ కిన్నెరసాని పర్యాటక కేంద్రాన్ని, ఇల్లందు క్రాస్ రోడ్డులోని బడ్జెట్ హెటలును సోమవారం అయన సందర్శించారు. ఎమ్మెల్యేగా అప్పటి పర్యాటక శాఖా మంత్రితో సంప్రదింపులు జరిపిన ప్రతిపాదించిన ఫలితంగా గత యుపిఎ ప్రభుత్వ బడ్జెట్ హెటలును మంజూరు చేసిందని, మంజూరైన బడ్జెట్ హెటల్ తాజా మాజీ పాలకుల నిర్లక్ష్యం వల్ల ప్రజలకు అందుబాటులోకి రాలేదని, కోట్లాది రూపాయలు వెచ్చించిన నిర్మాణాన్ని గాలికి వదిలేశారని ఆరోపించారు. తాను మంజూరు చేయించిన హెటలును అందుబాటులోకి తేవాలనే లక్ష్యంతో ప్రభుత్వంపై వత్తిడి చేసిన ఫలితంగా ఇటీవల మంజూరైన రూ.5 కోట్లతో పనులు జరుగుతున్నాయని, పనుల పరిపూర్తికి మరిన్ని నిధులు కేటాయించాలని రాష్ట్ర పర్యాటక మంత్రిని కోరినట్లు తెలిపారు. అదేవిదంగా కిన్నెరసాని అద్దాల మేడవరకు అసంపూర్తిగా ఉన్న సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని, ప్రాజెక్టుకు రిటైనింగ్ వాల్, 500 ఎకరాల్లో జూలాజికల్ పార్కు, నదిపై సస్పెన్షన్ వంతెన, ఐలాండును ఆహ్లాదంగా కేంద్రంగా తీర్చిదిద్దాలని, సైకిల్ ట్రాక్ ఏర్పాటు చేయాలనీ, కిన్నెరసాని నుంచి మణుగూరు వరకు టైగర్ రెస్క్యూ కారిడార్ ఏర్పాటు చేయాలని తదితర ప్రతిపాదనలను పర్యాటక శాఖా మంత్రి జూపెల్లి కృష్ణారావుతో పాటు ఇతర మంత్రుల ముందు ఉంచినట్లు తెలిపారు. తన ప్రతిపాదలపై సానుకూల స్పందన లభించినట్లు తెలిపారు. కిన్నెరసాని ప్రాజెక్టులు జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేవరకు, అదేవిధంగా హరిత హెటలును ప్రజలకు అందుబాటులోకి తెచ్చేవరకు విశ్రమించబోనని, రాష్ట్ర పెద్దలను నిద్రపోనివ్వాలని స్పష్టం చేశారు. వీరి వెంట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, వివిధ శాఖల ఉన్నతాధికారులు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాధం, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, పాల్వంచ మండల, పట్టణ కార్యదర్శులు వి.పూర్ణచందర్ రావు, ఏ సాయిబాబు తదితరులు వున్నారు.

# వీధి కుక్కల దాడుల్లో రెండో స్థానంలో వనపర్తి!!

### మొదటి స్థానం రాజధాని!!
### హైకోర్టు ఆదేశాలు బేకాతర్!!
### వనపర్తిలో రెచ్చిపోతున్న వీధి కుక్కలు!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): రోజురోజుకు వీధి కుక్కల సైర్వా విహారం అంతులేకుండా కొనసాగుతుంది, హైదరాబాద్ రాజధాని నగరంలో చంటి పిల్లలు ముక్కు పచ్చలారని పిల్లలు వీధి కుక్కల బారిన పడి ప్రాణాలు బలికొంటున్న సంఘటన పట్ల గౌరవ హైకోర్టు ప్రభుత్వానికి చెంపపెట్టు చుక్కలు చూపించింది, అయినా వీధి కుక్కల నియంత్రణ కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి తక్షణమే హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో వీధి కుక్కలను అరికట్టాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఇప్పటివరకు ఆచరణలో అమలు సాధ్యం కాలేదు, హైదరాబాదులో వీధి కుక్కల పారినపడి చంటి పిల్లలు ప్రాణాలు బలికొంటున్న నేపథ్యంలో ఆ తర్వాత రెండో స్థానంలో తెలంగాణ రాష్ట్రంలో వనపర్తి జిల్లా పరిధిలో వీధి కుక్కల దాడుల్లో మనుషులతో పాటు మూగ జీవాలైన గొర్రెలు, మేకలు, ప్రాణాలను వీధి కుక్కలు పలికి తీసుకుంటున్న సందర్భాలు ఇప్పటికీ





ఎన్నో సంఘటనలు జరిగిన ఏ ఒక్క నాథుడు పట్టించుకోలేకపోవడం పట్ల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు, వనపర్తి జిల్లా పరిధిలో గత రెండు మూడు నెలల నుంచి వీధి కుక్కల దాడికి అనేకమంది గొర్రె కాపర్లు లక్షల రూపాయలు విలువగల గొర్రెలు మేకలను కుక్కల పాలు చేసి దిక్కు తోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నప్పటికీ ప్రభుత్వ యంత్రాంగం ప్రజాప్రతినిధులు కంటి తుడుపు చర్యగా ఐదు నుంచి పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించి చేతులు దులుపుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి, వనపర్తి జిల్లా పరిధిలోని పెద్దమందడి మండలం జగత్ పల్లి గ్రామానికి చెందిన రాములు, మల్లేష్ అనే గొర్రె కాపర్ల గొర్రెల మందలో కంచ ఏర్పాటు చేసినప్పటికీ వీధి కుక్కలు మందలో ప్రవేశించి 30 గొర్రె పిల్లలను నిర్దాక్షణంగా చంపిపోయాయి దీనివల్ల రాధాపూర్ రెండు లక్షల రూపాయల నష్టం జరిగినట్లు బాధితులు అప్పట్లో ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యం, అది మరవకముందే వనపర్తి జిల్లా కేంద్రంలోని గాంధీనగర్ గంధం బర్ల బుచ్చమ్మ మేకల షెడ్డులో వీధి కుక్కలు ప్రవేశించి 9 మేక పిల్లలను వీధి కుక్కలు పొట్టన పెట్టుకున్నాయి, ఇది మరవకముందే వనపర్తి జిల్లా గోపాల్పేట మండలం తాడిపర్తి గ్రామానికి చెందిన నక్క రాములు యాదవ్ అని గొర్రె కాపర్ల వ్యక్తికి సంబంధించిన దాదాపు 50 గొర్రె పిల్లలను వీధి కుక్కలు వీరంగం చేస్తూ గొర్లకు ఏర్పాటు చేసిన షెడ్డులోకి ప్రవేశించి ప్రాణాలను పొట్టన పెట్టుకున్నాయి, ఈ విధంగా వరుసగా వనపర్తి జిల్లాల్లో వనపర్తి పట్టణ మున్సిపాలిటీలో గ్రామీణ ప్రాంతాలతో సైతం ఎక్కడ చూసినా జనాభా లెక్కల ప్రకారం జనాభాకు తగ్గ వీధి కుక్కలు పోటీ పడుతూ మనసులతో సమానంగా



ప్రవర్తిస్తున్నాయి, వీధి కుక్కల వల్ల ఇంత నష్టం జరిగినా కూడా హైకోర్టు పరేపదే ఆదేశాలు జారీ చేసినా కూడా ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా కావడంలేదని ప్రజలు విమర్శిస్తున్నారు, మీది కుక్కలను వనపర్తి పట్టణ మున్సిపాలిటీలో గ్రామీణ ప్రాంతాలలో శాశ్వతంగా నిర్మూలించాలని గర్భం దాల్చకుండా పశువైద్య శాఖ అధికారుల సమక్షంలో టీకాలు వేయించాలని గర్భ నియంత్ర చికిత్సలు చేయించాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు, ప్రతినిత్యం మనసుల మధ్యన కుక్కలు జీవిస్తున్నాయి ప్రతి ఇంట్లో కూడా పెంపుడు కుక్కలను పెంచుకోవడం నిద్రిస్తున్న సమయంలో కుక్క లేకపోతే నిద్రపోని పరిస్థితి ఈ వనపర్తి జిల్లాలో తెలంగాణలో తయారైందని చెప్పవచ్చు, సమయానికి తిండి లేకపోయినా కుక్కల కోసం డబ్బులు ఖర్చు పెట్టుకుని నాణ్యమైన ఆహారాన్ని వినిపిస్తున్నప్పటికీ పెంపుడు కుక్కలతో పాటు వీధి కుక్కలకు ఎలాంటి ఆహారం లేకపోవడం మతిస్థిమితం సన్నగిల్లడం మూలంగా కుక్కల పైన హాజమైసి లేకపోవడం వల్ల దాడులకు పాల్పడుతున్నాయని ప్రజలు అంటున్నారు,కుక్క కాటు వల్ల




రేపిస్ వ్యాధి లోకి దేశవ్యాప్తంగా ఎంతోమంది చనిపోతున్నారని కుక్కలకు సరైన సమయంలో టీకాలు వేయించకపోవడం పశువైద్య శాఖ అధికారులు, మున్సిపల్ శాఖ అధికారుల నిర్లక్ష్యం మూలంగా గ్రామపంచాయతీలో కార్యదర్శులు సర్పంచులు సంపాదనని ధ్యేయంగా పనిచేస్తూ ప్రజా సమస్యలను గాలికి వదిలిపెడుతున్నారని విమర్శలు కూడా ఉన్నాయి, కుక్కలను చంపడం నేరం కానీ కుక్కల నియంత్రించడం తప్పులేదు ఈ విషయం గౌరవ హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ వీధి కుక్కల నియంత్రణ కోసం చర్యలు అంతంత మాత్రమే సమస్య వచ్చినప్పుడు ప్రభుత్వం స్పందించడం రాత్రి పగలు తేడా లేకుండా కుక్కలు విరంగాలు చేసిన కూడా ఎక్కడ చుసిన బౌ బౌ మంటూ భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని ప్రజలు అల్లాడిపోతున్నారు, ఇంట్లో నుంచి చిన్నపిల్లలు కిరణం షాపులకు ఇతర అవసరాల కోసం బయటకు రావడానికి భయపడుతున్నారని తల్లిదండ్రులు అందులో చెందుతున్నారు, మీది కుక్కల బాధ్యత ఎవరిది అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు, అటవీశాఖ అధికారులు మున్సిపల్ అధికారులు, అశోక్ వైద్యశాఖ అధికారులు, ప్రభుత్వానికి పూర్తి బాధ్యత వహించాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు, ఇప్పటికైనా వీధి కుక్కల నియంత్రణ కోసం వనపర్తి జిల్లాలో తో పాటు తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలో విధి కుక్కల నియంత్రణ కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో బాధ్యతగల అధికారులను శాశ్వతంగా ఉద్యోగాల నుంచి తొలగించాలని ప్రజలకు డిమాండ్ చేస్తున్నారు, ఇప్పటికైనా ప్రభుత్వం హైకోర్టు ఆదేశాలను గౌరవించి వీధి కుక్కలని నియంత్రణ కోసం స్థానిక శాసనసభ్యులు రాజకీయ పార్టీల నాయకులు అనవసరమైన విషయాల పట్ల చూపిస్తున్న శ్రద్ధ ప్రజా సమస్యల కోసం ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు,

# జనహృదయాలకు చేరువైన వ్యక్తి చిలువేరు సమ్మయ్య గౌడ్

### హమాలి పసలాడి శ్రీను కుటుంబానికి అండగా సమ్మి గౌడ్ ఫౌండేషన్
### శ్రీను కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యం, నెలకు సరిపడా నిత్యవసర వస్తువులు అందజేసిన సమ్మి గౌడ్ ఫౌండేషన్
### కాంగ్రెస్ మండల నాయకులు దామర కొండ ప్రవీణ్, తరాల సంపత్ బాణాల నాగరాజు, పాయిరాల ప్రభాకర్




మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): మానుకోట జిల్లా కేసముద్రం మండలం అమీనాపురం గ్రామానికి చెందిన పసలాడి శ్రీను గొంతు క్యాన్సర్ తో కొంతకాలంగా బాధపడుతూ ఇటీవల మరణించగా మృతుడు శీను భార్య కవిత, కుమార్తె అనూష లను సమ్మి గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరామర్శించి శ్రీను ఆత్మకు శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ 50 కేజీల బియ్యం, నెలకు సరిపడా నిత్యవసర వస్తువుల ను అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల నాయకులు దామర కొండ ప్రవీణ్, తరాల సంపత్ మాట్లాడుతూ ఏ కుటుంబాలైనా సరే ఆపదలో ఉన్నారని తెలియచేస్తే చాలు వెంటనే వారి ఇంటికి చేరుకొని ఆ యొక్క కుటుంబాలకు వారి సహాయ సహకారాలు అందజేయడం వారి గొప్ప మనసుకు నిదర్శనమని, ఇలా ఎన్నో విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నందుకు వారికి అభినందనలు తెలియజేస్తున్నామని, బాణాల నాగరాజు, పాయిరాల ప్రభాకర్ మాట్లాడుతూ పదవులు లేకపోయినా పేదల కోసం పరితపించే వ్యక్తి చిలువేరు సమ్మయ్య గౌడ్. సమ్మి గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందుతున్న సేవలు అంతా ఇంతా కావని ప్రతి ఒక్కరూ తన వాళ్లే అనుకొని అన్నా ఫలానా కుటుంబానికి మీ సేవలు అవసరమని తెలిపిన వెంటనే వారి వద్దకు చేరుకొని వారి నుండి సహాయాన్ని పలు రకాలుగా సమ్మి గౌడ్ ఫౌండేషన్ ద్వారా సేవలందిస్తున్నందుకు మీకు ఎంతగానో కృతజ్ఞతలమని తెలిపారు. ఈ సందర్భంగా సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ నా పై చూపిస్తున్న ఆధార అభిమానాలకు సంతోషిస్తూ, మీ గ్రామానికి నా సేవలు అందేలా మీరందరూ మీలో ఒక్కడిగా నన్ను కలుపుకొని మీ చల్లని చూపు నాపై ఉన్నంతకాలం నా నుంచి అందించే ఈ సేవలను ఎల్లవేళలా అందిస్తానని ప్రతి ఒక్కరికి పేరు పేరునా రుణపడి ఉంటానని ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఎర్రం శెట్టి అశోక్, కొండేటి కళాధర్,ఆశిష్ తేజ, దండు శ్రీను, శీలం శ్రీనివాస్, అమ్మరాజు రాజు, కొంగర రామ్మూర్తి, బంటు పార్థు, ఏనుగు రవీందర్ రెడ్డి,సుధాకర్, కొంగర స్వర్ణలత టి.సుమ, సప్పరి విజయలక్ష్మి బోజోగు కలమ్మ, రావుల కలమ్మ, అంగోతు నీలా, సుగుణమ్మ, కొనకటి పద్మ, స్వప్న, కొనకటి రజిత, జయమ్మ, సేవాలాల్ మహారాజ్ అభిమానులు పాల్గొన్నారు.

## మోడల్ బ్యాంకు కార్యశాల నిర్వహిస్తున్న కామర్స్ విద్యార్థులు....!!



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ శివారు అనంతారం మోడల్ కాలేజీలో ఇంటర్మీడియట్ సెకండియర్ కామర్స్ విద్యార్థులు మోడల్ బ్యాంకు ను తయారు చేసి అందులో వారే సిబ్బంది గా వ్యవహరించారు. సహ పాఠ్యాంశంలో భాగంగా కృత్య ప్రదర్శన చేసి విద్యార్థులు అలరించారు. ఈ ప్రదర్శనను వీక్షించడానికి పాఠశాలలో 6 నుండి 11వ తరగతి వరకు విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని చూసి బ్యాంకు వల్ల లాభాలు విధులు, ఏటీఎం, ఆన్లైన్ బ్యాంకింగ్, ఏ విధంగా ఉపయోగపడతాయో అనే విషయాన్ని గ్రహించారు. ఈ కార్యక్రమ నిర్వహణ ద్వారా విద్యార్థులు వివిధ నైపుణ్యాలను సాధించడం జరిగింది. దీనికి గైడ్ టీచరుగా టి. సతీష్ కామర్స్ లెక్చరర్, ఒకేషనల్ టీచర్ జి.శ్రీనివాస్ లు వ్యవరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డి.అమరావతి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

### బీసీ హక్కుల సాధన సమితి మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుగు కుమార్ డిమాండ్



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో మానుకోట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మోకాళ్లపై కూర్చొని నిరసన, అనంతరం జిల్లా కలెక్టర్ అద్వైత్ సింగ్ కుమార్ కి వినతి పత్రం అందజేత. బీసీ హక్కుల సాధన సమితి మహబూబాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం బీసీ హక్కుల సాధన సమితి డిమాండ్స్ డే కార్యక్రమం నిర్వహించారు స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మోకాళ్లపై కూర్చొని నిరసన తెలిపి కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కి వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుగు కుమార్ మాట్లాడుతూ రానున్న గ్రామపంచాయతీ ఎంపీటీసీ మున్సిపాలిటీ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచి ఎన్నికలు నిర్వహించాలని, దేశ జనగణనలో బీసీ కులగలనా జరపాలని డిమాండ్ చేశారు. చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, రెండు లక్షల రూపాయల కోట్ల తో బిసి లకు కేంద్ర బడ్జెట్లో కేటాయించాలన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని, యుద్ధ ప్రాతిపదికన రాష్ట్రంలో బీసీ కులగనన జరపాలన్నారు సంవత్సరానికి 20వేల కోట్ల బడ్జెట్ కేటాయించి రాష్ట్రంలో బీసీల సంక్షేమానికి ఖర్చు చేయాలని, దరఖాస్తులు పెట్టుకున్న బీసీ సోదరులందరికీ సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని, అదేవిధంగా బీసీ విద్యార్థులకు పూర్తిస్థాయిలో ఫీజు రియంబర్స్మెంట్ పాతపాకాయలు చెల్లించాలని లేనియెడల ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి నేతలు రేషపల్లి నవీన్, ఆబోతు అశోక్, జలగం ప్రవీణ్, భారత రమేష్, మిర్యాల మల్లికార్జున్, డొనికేని రమేష్, తోట రమేష్, హర్షవర్ధన్, నిధిగొండ సత్యం, గుంటోజు రమేష్ సాయి, జూలకంటి వేణు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ కు కృషి చేసినందుకు

### మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తకు ప్రత్యేక ధన్యవాదములు!!



నర్సాపూర్ (గౌతమ్ న్యూస్): శివంపేట మండల కేంద్రంలోనిపెద్ద గొట్టుముక్కల గ్రామానికి చెందిన బోయిని లావణ్య అనారోగ్యంతో హాస్పటల్లో ఖర్చయిన అమౌంట్ సీఎం రిలీఫ్ ఫాండ్ అప్లై చేసుకోగా తాజా మాజీ జడ్పీ చైర్మన్ హేమలత శేఖర్ గౌడ్ కృషితో తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా సహకారంతో 24000/- రూపాయలు చెక్ మంజూరు కాగా తాజా మాజీ ఎంపీటీసీ సులోచన ధర్మారెడ్డి తాజా మాజీ ఉపసర్పంచ్ నవీన్ చేతుల మీద చెక్ ను అందజేశారు. ఈ కార్యక్రమం లో మాజీ వార్డు సభ్యులు పోచయ్య మరియు కిష్టారెడ్డి ,బొడ్డు మల్లేశం , నాగరాజు సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ వీరుడు మందకృష్ణ మాదిగ హైదరాబాద్ కు రాక !!

### ఎమ్మార్పీఎస్ యువ నాయకుడు కుండ భానుచందర్!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): గత 30 సంవత్సరాల నుండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఎన్నో ఉద్యమాలు చేసి అలుపెరుగని నాయకుడిగా ఎంతోమందికి ఆదర్శన నిలిచిన గొప్ప నాయకుడు మందకృష్ణ మాదిగ అని కుండ భానుచందర్ అన్నారు, ఏబిసిడి వర్గీకరణ కోసం ఎంతోమంది రాజకీయ నాయకుల, పెద్దల ఎత్తుగడ్డలను తట్టుకుని ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని సుదీర్ఘంగా 30 సంవత్సరాల పాటు కొనసాగించిన ధీరుడు మన మందకృష్ణ మాదిగ అని ఆయన పొగిడారు, ఏ బి సి డి వర్గీకరణ న్యాయమైన పోరాటానికి ఎమ్మార్పీఎస్ మరియు ఉప కులాలందరూ సహకరించడం ఎంతో సంతోషకరమని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్ మాదిగ, మరియు ఎమ్మార్పీఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు అశోక్ మాదిగ, మేడ్చల్ జిల్లా ఇన్చార్జి రామచందర్ మాదిగ ,గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ యువ నాయకుడు కుండ భానుచందర్ అన్నారు, మందకృష్ణ మాదిగ చేసిన పోరాట ఫలితంగా సుప్రీంకోర్టు వర్గీకరణ న్యాయమైన ప్రక్రియ అని తీర్పునివ్వడం చాలా సంతోషకరమన్నారు, ఢిల్లీ గడ్డపై ఎమ్మార్పియస్ ఉద్యమాన్ని ఉవ్వెత్తున లేపిన మందకృష్ణ మాదిగ అన్న ,ఏబిసిడి వర్గీకరణ విజయం సాధించుకొని ఢిల్లీ నుండి తిరిగి రేపు 13 తారీకు రోజు హైదరాబాద్ తెలంగాణ గడ్డకు అడుగుపెడుతున్న మందకృష్ణ మాదిగ అన్నకు, స్వాగతం పలికేందుకు ప్రతి గ్రామం నుండి, ప్రతి ఒక్క మాదిగ బిడ్డ, హైదరాబాద్ తరలి రావాలని జాతీయ కళా మండల అధ్యక్షులు ఎన్,వై అశోక్ మాదిగ. జిల్లా ఇన్చార్జ్ రామచందర్ మాదిగ, కుండ భానుచందర్ పిలుపునిచ్చారు, తెలంగాణలోని ప్రతి ఒక్క దళిత బిడ్డ సంకకు డప్పుతో ఉద్యమ వీరుడు మందకృష్ణ మాదిగ అన్న స్వాగతం పలకడానికి ప్రతి ఒక్కరు కదలి రావాలని వారు పిలుపునిచ్చారు, మందకృష్ణ మాదిగ ఢిల్లీ నుంచి హైదరాబాద్కు తిరిగి వస్తున్న సందర్భంగా మాదిగలు డప్పులతో భాజ భజంత్రీలతో పూలమాలతో ఘనంగా సత్కరించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వారు తెలిపారు, ఈ కార్యక్రమానికి తెలుగు రాష్ట్రాలలోని మాదిగలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కుండ భానుచందర్ పిలుపునిచ్చారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ తిరిగి అప్పగింత



టేకులపల్లి (గౌతమ్ న్యూస్): బొమ్మనపల్లి గ్రామానికి చెందిన లక్ పతి కి చెందిన మొబైల్ ఫోన్ కొన్ని రోజుల క్రితం మోటార్ సైకిల్ మీద వెళ్తుండగా మార్గమధ్యంలో జారిపోయింది ఈ క్రమంలో టేకులపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా టేకులపల్లి పోలీస్ వారు సి ఈ ర్ ఐ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి ఈరోజు టేకులపల్లి సీఐ తాటిపాముల సురేష్ గౌడ్, టేకులపల్లి ఎస్సై సురేష్ చేతులమీదుగా ఇప్పించడం జరిగింది. నా ఫోన్ ట్రేస్ చేసి అప్పగించిన సీఐ మరియు ఎస్సై కి లక్ పతి కృతజ్ఞతలు తెలియజేశారు.

## సమయాభావం లేని కలెక్టరేట్ ఉద్యోగులు,

### జిల్లా అధికారులు అంతా దూర ప్రాంతాల నుంచి వచ్చే వారే





గౌతమ్ జిల్లా ప్రతినిధి (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా సమీకృత కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తోపాటు అదనపు కలెక్టర్లు హాజరై అర్జీదారుల నుండి ఫిర్యాదుల అందుకుంటున్న కొంతమంది జిల్లా ఆఫీసర్లు కలెక్టరేట్ ఉద్యోగులు సమయానికి హాజరవకపోవడం గమనార్హం. సాక్షాత్తు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు ఉన్నప్పటికీ ఇతర శాఖల అధికారులు సమయానికి రాలేదని అడగడంతో అటెండెన్స్ రిజిస్టర్ తీసుకొచ్చి సంతకాలు చేయించిన సంఘటన మహబూబాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది. ఓ పక్క ప్రతి సోమవారం అర్జీదారులు ఫిర్యాదు చేసిన అనంతరం ఫిర్యాదారులకు అందించవలసిన రసీదు కోసం సుమారుగా రెండు నుండి మూడు గంటలు లైన్ లో నిలబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. దీనిపై స్పందించి కూడా తగు ఏర్పాట్లు చేయాల్సిందిగా కోరుతున్న ప్రజలు, మరోపక్క రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు సమయానికి ప్రభుత్వ కార్యాలయ అధికారులు హాజరుకావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు ఉన్నప్పటికీ పట్టించుకోకుండా వ్యవరిస్తున్న అధికారులపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే. బయోమెట్రిక్స్ ఉన్నప్పటికీ ప్రతి రోజూ సుమారు 11 గంటల సమయానికి హాజరు కావడం పరిపాటయ్యింది. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ సమయాభావం పాటించని ఇటువంటి అధికారుల పైన కలెక్టర్ తగు చర్యలు తీసుకొని ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.



## జాతీయ జెండాను చేతపట్టని వాడు భారతీయుడే కాదు



**హైదరాబాద్, :** నెహ్రూ అమలు చేసిన బానిసత్వ మరకలను తుడిచివేయాలని బండి సంజయ్ అన్నారు. కరీంనగర్ లోని టవర్ సర్కిల్ వద్ద జరిగిన 'హర్ ఘర్ తిరంగా' యాత్రలో పాల్గొన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్ చేశారు. అంబేద్కర్ గొప్ప రాజ్యాంగం అందిస్తే.. రాజకీయ లబ్ది కోసం కాంగ్రెస్ అనేక పాపాలను యాడ్ చేసిందన్నారు. మైనారిటీ సంతూష్టీకరణ విధానాలే దేశ అనిశ్చితికి కారణమన్నారు. అంబేద్కర్ గొప్ప రాజ్యాంగాన్ని అందిస్తే.. అందులో కాంగ్రెస్ అనేక పాపాలను జత చేసిందన్నారు. కాంగ్రెస్ చేసిన పాపాలను బీజేపీ కడిగే పని చేస్తే తప్పుపడతారా? అని ప్రశ్నించారు. వక్ఫ్ బోర్డు బిల్లుకు నెహ్రూ, పీవీ, మన్మోహన్ హయాంలో సవరిస్తే తప్పులేదట.. ఆ తప్పులను సరిదిద్దేందుకు మోదీ వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు తెస్తే తప్పుపడతారా.? అని ఫైర్ అయ్యారు. మతం పేరుతో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును అడ్డుకునేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తుందని ఆరోపించారు. పంద్రాగస్టున జెండా, ఎజెండాను పక్కనపెట్టి మువ్వెన్నెల జెండాను ప్రతి ఇంటిపై ఎగరేయండని పిలుపునిచ్చారు. జాతీయ జెండాను చేతపట్టని వాడు భారతీయుడే కాదన్నారు. జాతీయవాద భావజాలంతో ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. నేటి నుండి పంద్రాగస్టుదాకా ప్రతి ఒక్కరి ఫోన్ వాట్సప్ లో మువ్వెన్నెల జెండాను డీపీలుగా పెట్టండని సూచించారు.

## రాహుల్‌గాంధీపై కంగనా ఘాటు వ్యాఖ్యలు..

## ప్రమాదకర వ్యక్తి అంటూ వ్యాఖ్య



**న్యూఢిల్లీ,:** లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీపై బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీ చాలా ప్రమాదకరమైన వ్యక్తిగా అభివర్ణించారు. ప్రధాని కాలేదన్న నిరాశలో దేశ ఆర్థిక పరిస్థితిని అస్థిరపరచడానికి ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. అమెరికా షార్ట్‌సెల్లర్ సంస్థ హిండెన్‌బర్గ్ నివేదికను ఆధారంగా చేసుకుని దేశీయ స్టాక్ మార్కెట్‌పై రాహుల్ చేసిన వ్యాఖ్యలు ఆమోదయోగమైనవి కావన్నారు. ప్రజలు ఆయనను ఎప్పటికీ గెలిపించరని ఎప్పటికీ ప్రతిపక్షంలోనే ఉంటారని ఎక్స్‌లో వ్యాఖ్యానించారు. ఇదిలా ఉంటే హిండెన్‌బర్గ్ నివేదికపై రాహుల్ గాంధీ స్పందిస్తూ.. సెబీ పవిత్రత దెబ్బతిందని విమర్శించారు. ఛైర్‌పర్సన్ మాధవీ పురిపై వచ్చిన ఆరోపణలతో సెబీ పవిత్రత మసకబారిందని.. దేశవ్యాప్తంగా ఉన్న పెట్టుబడిదారులు ప్రస్తుతం ప్రభుత్వానికి మూడు ప్రశ్నలు వేస్తున్నారన్నారు. సెబీ ఛైర్‌పర్సన్ మాధవీ పురి ఇంకా ఎందుకు రాజీనామా చేయలేదు? ఒకవేళ ఇన్వెస్టర్లు తాము కష్టపడి సంపాదించిన డబ్బును కోల్పోతే.. ఎవరు జవాబుదారీగా ఉంటారు? ప్రధాని మోడీనా? సెబీ ఛైర్‌పర్సనా? లేదా అదానీనా? ఈ అంశాన్ని సుప్రీంకోర్టు మరోసారి సుమోటోగా పరిశీలిస్తుందా? అని 'ఎక్స్' వేదికగా ప్రతిపక్ష నేత ప్రశ్నలు సంధించారు. అదానీ గ్రూప్ సంస్థల షేర్ల విలువలు కృత్రిమంగా పెంచేందుకు సెబీ ఛైర్‌పర్సన్ మాధబి పురి అవకతవకలకు పాల్పడ్డారని, అలాగే మారిషస్ ఫండ్స్‌లో మాధబి పురి, ఆమె భర్తకు వాటాలు ఉన్నాయని ఇటీవల అమెరికా షార్ట్‌సెల్లర్ సంస్థ హిండెన్‌బర్గ్ తాజాగా ఆరోపించింది. ఈ ఆరోపణలు ప్రస్తుతం తీవ్ర దుమారం రేపుతున్నాయి. అయితే ఈ ఆరోపణలను మాధబి పురి ఖండించారు. తమ ఆర్థిక రికార్డులను బహిర్గతం చేస్తామని వెల్లడించారు.

## ఏపీలో టీడీఆర్ బాండ్ల స్కాంపై సీఐడీ విచారణ



**అమరావతి,:**ఏపీలో టీడీఆర్ బాండ్ల స్కాం సీఎం చంద్రబాబు దృష్టికి వచ్చింది. తణుకులో టీడీఆర్ స్కాంపై ఏసీబీ ఇచ్చిన నివేదికను సీఎం చంద్రబాబు దృష్టికి మంత్రి నారాయణ తీసుకెళ్లారు. తణుకు టీడీఆర్ బాండ్ల స్కాం జరిగిన తీరును ముఖ్యమంత్రికి వివరించారు. టీడీఆర్ స్కాంపై మరింత లోతుగా విచారణ చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. టీడీఆర్ స్కాంపై సీఐడీ విచారణకు ఆదేశించే అంశాన్ని కూటమి సర్కార్ పరిశీలిస్తోంది. సీఐడీ విచారణకు ఇస్తేనే టీడీఆర్ స్కాంపై అసలు సూత్రధారులు ఎవరనే అంశం వెలుగులోకి వస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. టీడీఆర్ బాండ్ల కుంభకోణంలో మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావుపై ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారం కోర్టులో ఉండటంతో ప్రభుత్వం లీగల్ ఓపీనియన్ తీసుకుంటోంది. తణుకు మున్సిపాలిటీలో రూ.754 కోట్ల రూపాయల మేర బాండ్లు జారీ చేసినట్టు ఏసీబీ గుర్తించింది. మొత్తం రూ.691 కోట్ల మేర అక్రమాలు జరిగినట్టు ఏసీబీ గుర్తించింది. బాండ్ల జారీకి అనుసరించిన విధానంపై ప్రభుత్వ వర్గాలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నాయి. స్థల సేకరణ సమయంలో ఎకరాల్లో గుర్తించి బాండ్ల జారీకి చదరపు గజాల్లో స్థలం లెక్కించినట్టు ప్రభుత్వం గుర్తించింది. ఎకరా రూ.55 లక్షలకు సేకరించి బాండ్ల జారీకి ఎకరా రూ.10 కోట్లు విలువ చూపడంపై అధికారులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఈ వ్యవహారంలో మున్సిపల్ కమిషనర్ సహా ముగ్గుర్ని ప్రభుత్వం సస్పెండ్ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 2019-24 మధ్య కాలంలో జారీ చేసిన టీడీఆర్ బాండ్లపై ప్రభుత్వం అంతర్గత విచారణ చేస్తోంది.

## మానుకోటలో అవినీతి తిమింగలం

## ఏసీబీ చేతిలో డిటీఓ కతం



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్, ఇన్ చార్జి డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ మహ్మద్ గౌస్ పాషాను అరెస్ట్ చేసిన ఏసీబీ అధికారలు. పై అధికారుల ఆదేశాల మేరకు గత మే నెల 28 న మహబూబాబాద్ ఆర్టీఓ ఆఫీస్ పై ముక్కుమ్మడిగా తనిఖీలు చేసిన ఏసీబీ అధికారులు. అప్పటి తనిఖీలో డిటీవో దగ్గర పనిచేస్తున్న పర్సనల్ డ్రైవర్ మరో వ్యక్తి వద్ద దొరికిన 65 వేలు, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్న ఏసిబి అధికారులు. సెల్ ఫోన్ ఆధార ప్రకారం డిటీవో మహ్మద్ గౌస్ పాషా 2 కోట్ల 97 లక్షల 38 వేలు లావాదేవీలు జరిగినట్లు గుర్తించిన ఏసీబీ అధికారులు. మహబూబాబాద్ డిటివో గౌస్ పాషా తోపాటు మరో ఇద్దరు ప్రైవేట్ వ్యక్తులను అరెస్ట్ చేసి వరంగల్ ఏసీబీ కోర్టుకు తరలించిన ఏసీబీ అధికారలు. పరారీలో మరో ఇద్దరు ఉన్నారు. త్వరలో వారిని పట్టి కోర్టుకు అప్పజెప్తాం. ఏసీబీ అధికారుల వివరణ ప్రకారం డిటీఓ కార్యాలయంలో 28.05.2024న నిర్వహించిన ఆశ్చర్యకరమైన తనిఖీని అనుసరించి ధృవీకరణ ప్రయోజనం కోసం మొబైల్ ఫోన్‌ను విశ్లేషించడం, నేరారోపణ సాక్ష్యం రోజువారీ/నెలవారీ లంచం/మమూళ్ల సేకరణకు సంబంధించిన ఫోటోషాట్‌ల రూపంలో మరియు వివిధ ఖాతాలకు ఆన్‌లైన్ లావాదేవీలు గమనించబడ్డాయి. దీనికి సంబంధించి ఒక ఆర్సీఓ కేసు ఏఓ -1) మొహమ్మద్‌పై నమోదు చేయబడింది. గౌస్ పాషా, ఎంవీఐ ఎఫ్.ఏ.సీ డిటీఓ మరియు అతని ప్రైవేట్ డ్రైవర్, కుమారుడు మహ్మద్ ఆరీఫుద్దీన్ మరియు మేనల్లుడు మొహమ్మద్ మునీర్ సమయంలో అతని పదవీకాలంలో దర్యాప్తులో తేలింది. ఎంవీఐగా, ఎన్‌ఫోర్స్‌మెంట్, కరీంనగర్ ఆర్టీఓ, ఖమ్మం వారు ఎంవీఐ ఎఫ్ ఏ సీ డిటీఓ, మహబూబాబాద్ ఏఓ-1) మొహమ్మద్ గౌస్ పాషా నుండి రూ.2,97,38,000/- లంచం మరియు మామూళ్లు వసూలు చేశాడు. ప్రైవేట్ ఏజెంట్లు మరియు వాహన యజమానులు గ్రానైట్ అక్రమ రవాణా మరియు తన కారు డ్రైవర్ యల్లమందల సుబ్బ ద్వారా డీఎల్ లు, ఎల్ ఎల్ లు, ఆర్ సీ లు, ఏఫ్సీ లు మొదలైన వాటిని జారీ చేయడం జరిగింది. ఏసిబి అధికారులు చూపించిన నిందితుల వివరాలు ఏఓ-1) ఎండీ. గౌస్ పాషా, అతని కుమారుడు ఏ-3) మొహమ్మద్. ఆరీఫుద్దీన్, అతని మేనల్లుడు ఎ-4) మొహమ్మద్ మునీర్, ఏ-2) యల్లమందల సుబ్బారావు మరియు ఏ-5) తణుకు రామ్. గోపాల్ ఆన్‌లైన్‌లో మొత్తాలను వివిధ ఖాతాలకు బదిలీ చేశాడు. ఏఓ-1 మరియు అతని కుటుంబం ప్రయోజనాల కోసం అక్రమ మొత్తాలను రూట్ చేయడానికి ప్రత్యేకంగా ఉపయోగించబడుతుంది అని అభిప్రాయ పడుతున్న ఏసీబీ అధికారులు. ఏ-01)మొహమ్మద్. గౌస్ పాషా, ఏ-2)యల్లమందల సుబ్బా రావు మరియు ఏ-5) తణుకు రామ్ గోపాల్‌లను 11.08.2024న అరెస్టు చేసి, ఎస్.పీ.ఈ - ఏసీబీ కేసులు-కమ్-3 అదనపు జిల్లా - సెషన్స్ జడ్జి కోసం గౌరవనీయమైన ప్రత్యేక కోర్టులో హాజరుపరిచారు. వరంగల్ కోర్ట్ లో కేసు విచారణలో ఉంది.

## నాపై అమెరికా కుట్ర

### సెయింట్ మార్టిన్ ద్వీపం, బంగాళాఖాతంపై పెత్తనం కోరింది

### షేక్ హసీనా తీవ్ర ఆరోపణలు

### హింసాకాండ, మరణాలు చూడలేకే రాజీనామా చేశానని వెల్లడి

### త్వరలో బంగ్లాదేశ్‌లో అడుగు పెడతానని ప్రకటన



న్యూఢిల్లీ: బంగ్లాదేశ్ ప్రధాని పదవి నుంచి తనను తప్పించడం వెనుక అమెరికా హస్తముందని చెప్పారు షేక్ హసీనా సంచలన ఆరోపణలు చేశారు. సెయింట్ మార్టిన్ ద్వీపాన్ని, బంగ్లా సరిహద్దుల వెంబడి బంగాళాఖాతంపై పెత్తనాన్ని అప్పగించాలని అమెరికా కోరింది. అలా చేసి ఉంటే నా పదవికి ధోకా ఉండేది కాదు" అన్నారు. బంగ్లా ప్రయోజనాలకు గొడ్డలిపెట్టు వంటి ఆ డిమాండ్లకు ఒప్పుకోనందుకే తనను దింపేసి కీలుబొమ్మ ప్రభుత్వాన్ని గద్దెనెక్కించాలని అమెరికా కుట్ర పన్నిందని మండిపడ్డారు. విద్యార్థుల శవాల మీదుగా అధికారం దక్కించుకోవాలని ప్రత్యర్థులు కుట్రలు చేశారని ఆరోపించారు. దేశంలో హింసాకాండను, మృతదేహాల ఊరేగింపులను చూడటం ఇష్టం లేకే రాజీనామా చేసినట్టు వెల్లడించారు. భారత్‌లో తలదాచుకుంటున్న హసీనా తాజాగా ఓ ఆంగ్ల పత్రిక ద్వారా బంగ్లాదేశ్ ప్రజలకు సందేశం విడుదల చేశారు. దేశం వీడే ముందు దీన్ని ప్రజలందరికీ చదివి విన్పించాలని భావించినా వీలు పడలేదన్నారు. కుట్రదారుల వలలో చిక్కుకోవద్దని బంగ్లా ప్రజలకు పిలుపునిచ్చారు. అవామీ లీగ్ నేతలు, కార్యకర్తలపై దాడులు, హత్యలు, వారి ఆస్తుల విధ్వంసంపై ఆవేదన వ్యక్తంచేశారు. భగవంతుడి దయతో త్వరలో బంగ్లాదేశ్ చేరుకుంటానన్నారు.

### అమాయక విద్యార్థులను రెచ్చగొట్టారు

విద్యార్థులను రజాకార్లుగా తానెప్పుడూ సంబోధించలేదని హసీనా తెలిపారు. స్వార్థ ప్రయోజనాల కోసం వారిని రెచ్చగొట్టడానికి తన వ్యాఖ్యలను వక్రీకరించారని మండిపడ్డారు. అమెరికాపై హసీనా గతంలోనూ ఆరోపణలు చేశారు. బంగ్లాదేశ్‌లో వైమానిక స్థావరం ఏర్పాటుకు అనుమతిస్తే ఎన్నికల్లో ప్రధాని పదవి నిలబెట్టుకోవడానికి సహకరిస్తామంటూ ఓ దేశం ఆఫర్ ఇచ్చిందని గత మేలో ఆమె వెల్లడించారు.

### చీఫ్ జస్టిస్‌గా రెఫాత్ అహ్మద్

ఢాకా: బంగ్లాదేశ్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తిగా జస్టిస్ సయ్యద్ రెఫాత్ అహ్మద్ ఆదివారం బాధ్యతలు చేపట్టారు. విద్యార్థి నేతల డిమాండ్‌తో సీజే, ఐదుగురు న్యాయమూర్తులు శనివారం రాజీనామా చేయడం తెల్సిందే. దేశంలో అశాంతికి ఆజ్యం పోసే వదంతుల వ్యాప్తిపై యూనుస్ ప్రభుత్వం కన్నెర్రజేసింది. వాటిని ప్రచారం చేసే, ప్రచురించే మీడియా సంస్థలను మూసేస్తామని హెచ్చరించింది.

### హసీనా ఎలాంటి ప్రకటనా చేయలేదు: కుమారుడు

హసీనా ఓ ఆంగ్ల పత్రిక ద్వారా విడుదల చేశారంటున్న ప్రకటన పూర్తిగా అవాస్తమని ఆమె కుమారుడు సాజిబ్ వాహెద్ జాయ్ చెప్పారు. బంగ్లాదేశ్‌లో ప్రభుత్వాన్ని మార్చేందుకు అమెరికా కుట్ర పన్నిందని ఆమె చెప్పినట్టుగా వచ్చిన ఆ కథనమంతా పూర్తిగా కట్టుకథ అని ఆరోపించారు. "దీనిపై నా తల్లితో మాట్లాడాను. బంగ్లాను వీడే ముందు గానీ, వీడాక గానీ ఏ పత్రికకూ తాను అలాంటి ప్రకటన విడుదల చేయలేదని ఆమె స్పష్టం చేశారు" అని తెలిపారు.

### ఏమిటీ సెయింట్ మార్టిన్ ద్వీపం

అమెరికాపై హసీనా ఆరోపణలతో సెయింట్ మార్టిన్ ద్వీపం ఒక్కసారిగా వార్తల్లోకి ఎక్కింది. ఇది ఈశాన్య బంగాళాఖాతంలో బంగ్లాదేశ్‌కు చెందిన కాక్స్ బజార్-టెక్నాఫ్ ద్వీపకల్పానికి దక్షిణంది 9 కి.మీ. దూరంలో ఉంది. కేవలం 3 చదరపు కి.మీ. విస్తీర్ణముండే ఈ ద్వీపాన్ని బెంగాలీలో నారికేళ్ (కొబ్బరి) ద్వీపమంటారు. ఇందులో 3,700 మంది నివసిస్తున్నారు. చేపల వేట, వరి సాగు, కొబ్బరి తోటల పెంపకం వారి వృత్తి. ఈ ద్వీపం వ్యూహాత్మకంగా అతి కీలక ప్రాంతంలో ఉంది. చైనాతో వైరం దృష్ట్యా భావి అవసరాల దృష్ట్యా ఇక్కడ సైనిక స్థావరాన్ని ఏర్పాటుకు అమెరికా ప్రయత్నిస్తోంది.

## పవన్ కల్యాణ్‌కు ఆ మాత్రం కూడా తెలియదా..



**అమరావతి,:** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై తెలంగాణ క్యాబ్ అసోషియన్స్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ క్యాబ్ డ్రైవర్లను హైదరాబాద్‌లో తిరగనివ్వాలన్న పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ క్యాబ్ అసోషియన్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మోటార్ వాహన చట్టం తెలియకుండా మాట్లాడుతున్నారని పవన్ తీరును ఎండగట్టారు. మోటార్ వాహన చట్టం ప్రకారం ఇతర రాష్ట్రాల వాహనాలు అనుమతి లేకుండా మరో రాష్ట్రంలో తిరగకూడదన్న విషయం తెలియదా అని ప్రశ్నించారు. పక్క రాష్ట్రం పర్మిట్ లేకుండా ఇక్కడ వాహనాలు నడపటం నేరమని చెప్పారు. మోటరు వాహనాల చట్టం నిబంధనలు ఉల్లంఘించడం సరైన విషయంకాదనే విషయనాన్ని ఈ సందర్భంగా పవన్‌కు గుర్తు చేశారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో జరిగిన క్యాబ్ డ్రైవర్ల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఎయిర్‌పోర్టులో కొందరు ఒకే వాహనానికి ఏపీ, తెలంగాణ రెండు నెంబర్ ప్లేట్లతో వాహనాలు నడుపుతున్నారు. ఈ విషయంపై తెలంగాణ క్యాబ్ డ్రైవర్లు.. ఏపీ క్యాబ్ డ్రైవర్ల మధ్య వివాదం చోటు చేసుకుంది. ఏపీ క్యాబ్ డ్రైవర్లను తెలంగాణలో రావొద్దని తేల్చి చెప్పేశారు. ఈ ఘటన తీవ్ర వాగ్వాదానికి దారి తీసింది. దీంతో ఏపీ క్యాబ్ డ్రైవర్లు తమ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. ఈ విషయంపై పవన్ కల్యాణ్ స్పందిస్తూ..హైదరాబాద్ ఉమ్మడి రాజధాని గడువు పదేళ్లు పూర్తి కాగానే.. ఏపీ క్యాబ్ డ్రైవర్లను తెలంగాణ డ్రైవర్లు నగరంలో అడ్డుకోవటం సరైంది కాదని పవన్ కల్యాణ్ తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల మధ్య సఖ్యత ఉండాలని పవన్ కల్యాణ్ కోరారు. ఏపీలో రాజధాని పనులు మొదలు కాగానే ఇక్కడే డ్రైవర్లకు మెరుగైన ఉపాధి దొరుకుతుందని ఆయన చెప్పుకొచ్చారు. సాటి డ్రైవర్లకు మానవతా దృక్పథంతో తెలంగాణ డ్రైవర్లు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడి ఈ సమస్య పరిష్కారమయ్యేలా చొరవ తీసుకుంటామని ఏపీ డ్రైవర్లకు పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. దీంతో తాజాగా తెలంగాణ క్యాబ్ డ్రైవర్లు స్పందించి పవన్ కల్యాణ్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రవాళ్లకు పని కల్పించి , తాము పస్తులు పడుకోవాలా అంటూ తెలంగాణ క్యాబ్ డ్రైవర్లు పవన్ కల్యాణ్‌ను ప్రశ్నించారు.

## ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేస్తాం..
## 48 గంటల్లో రైతుల ఖాతాల్లోకి సొమ్ము..



**అమరావతి,:** గత ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న ధాన్యం సొమ్మును సంబంధించిన మొత్తానికి సంబంధించిన చెక్కులను రైతులకు పంపిణీ చేశారు మంత్రి నాదెండ్ల మనోహర్.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం రైతులను సంక్షోభంలో నెట్టింది.. ప్రభుత్వ నిబంధనల మేరకు పంట పండించిన అనేక అక్రమాలు చోటు చేసుకున్నాయి.. రైతులను గత ప్రభుత్వం ఎంత ఇబ్బంది పెట్టిందో ప్రత్యక్షంగా చూశాం అన్నారు. అయితే, కొత్త ప్రభుత్వం ఏర్పడిన సమయంలో అధికారులతో సమీక్షించిన సమయంలో అనేక అక్రమాలు బయట పడ్డాయి.. ఎన్ని కష్టాలు ఎదురైన రైతులకు బకాయిలు చెల్లించాలని నిర్ణయించుకున్నాం గత ప్రభుత్వం చేసిన అరాచకంతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది.. కానీ, 674 కోట్ల రూపాయలు చెల్లింపులతో రైతుల్లో భరోసా కల్పిస్తుందన్నారు. గత ఐదేళ్లలో మీరు పడిన కష్టాలు అన్ని ఇన్ని కాదు అన్నారు. రైతులకు పెద్ద పీట వేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.. కౌలు రైతులను ఆదుకోడానికి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సొంత నిధులు ఖర్చు చేశారు.. కౌలు రైతులను ఆదుకోవాలనేది కూటమి ప్రభుత్వ నిర్ణయించిందన్నారు మంత్రి నాదెండ్ల.. గత ప్రభుత్వం గోనే సంచులు కూడా ఇవ్వలేక పోయిందని విమర్శించిన ఆయన.. 62 శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు.. రైతులు ఈజ్ ఆఫ్ డూయింగ్ చేయాలి.. రైతులు ఎవ్వరికీ భయపడాల్సిన పని లేదు.. వచ్చే సీజన్ నుంచి 48 గంటల్లో రైతుల ఖాతాల్లో పడతాయి.. రైతు సహాయక కేంద్రాల్లో ఈ పంట నమోదు చేసుకునే రైతులకు ఇన్స్యూరెన్స్ వర్తించేలా ఏర్పాటు చేస్తాం.. రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వం రైతులకు అనేక చర్యలు తీసుకోబోతుంది. ప్రతి ధాన్యం గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు మంత్రి నాదెండ్ల మనోహర్..

## రాజకీయాల్లో విలువలు అవసరం: బొత్స సత్యనారాయణ



విశాఖపట్నం: విశాఖపట్నం ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచేందుకు వైఎస్సార్‌సీపీకి పూర్తిగా బలం ఉందన్నారు మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ. అనైతికంగా కూటమి సర్కార్ ఎందుకు అభ్యర్థిని పోటీలో నిలుపుతోందని ప్రశ్నించారు. కాగా, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా సోమవారం బొత్స సత్యనారాయణ నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం, ఆయన మీడియాతో మాట్లాడుతూ..'ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయాలని వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కోరారు. ఈ క్రమంలోనే ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఈరోజు నామినేషన్ వేశాను. మాకు సంఖ్యా బలం ఉంది. వైఎస్సార్‌సీపీ తప్పకుండా విజయం సాధిస్తుంది. మాకు 530 మందికి పైగా ప్రజాప్రతినిధుల బలం ఉన్నప్పుడు కూటమి అభ్యర్థిని ఎందుకు బరిలో నిలుపుతోంది?. వైఎస్సార్‌సీపీకి బలం ఉన్నప్పుడు అనైతికంగా ఎందుకు అభ్యర్థిని పెడుతున్నారు. ఒకవేళ టీడీపీ కనుక అభ్యర్థిని నిలబెడితే అది దుశ్చర్య అవుతుంది. ఇదిమే వ్యాపారం కాదు. మోజార్టీ ఉంది కాబట్టే పోటీ చేస్తున్నాం. మాకు నివాదం అవసరం లేదు. రాజకీయాల్లో విలువలు అవసరం. సంఖ్య దగ్గరగా ఉంటే తప్పులేదు. మాకు మెజార్టీ ఉన్నప్పుడు టీడీపీ అభ్యర్థిని నిలబెడుతుందని నేను అనుకోవడం లేదు' అంటూ కామెంట్స్ చేశారు.ు


## అంతర్జాతీయ యువజన దినోత్సవం..
## రాష్ట్ర యువతకు సీఎం శుభాకాంక్షలు



**హైదరాబాద్, :**అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి రాష్ట్ర యువతీ యువకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. రేపటి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తూ యువత సన్మార్గంలో పయనిస్తూ దేశానికి మార్గ నిర్ధేశకులు కావాలని ఒక సందేశంలో ఆకాంక్షించారు. తెలంగాణ యువత రాణించేలా ప్రజా ప్రభుత్వం అన్ని రంగాల్లో కార్యాచరణ తీసుకుందని సీఎం తెలిపారు. పెద్ద ఎత్తున ఉద్యోగాల భర్తీతో పాటు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చడం, పెడదారులను నియంత్రిస్తూ క్రీడల పట్ల ఆసక్తి పెంచడం తదితర నిర్ణయాలు అందులో భాగమే అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. మరోవైపు తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు రాబట్టే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని బృందం చేపట్టిన విదేశీ పర్యటన విజయవంతంగా సాగుతోంది. ప్రస్తుతం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన ముగించుకుని దక్షిణ కొరియా చేరుకున్నారు. పదిరోజుల ప్రణాళికలో భాగంగా ముఖ్యమంత్రి ఏడు రోజుల పాటు అమెరికాలోని వివిధ రాష్ట్రాల్లో పర్యటించారు. మంత్రి శ్రీధర్ బాబు, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిణ్ రెడ్డి కూడా రేవంత్ వెంట దక్షిణ కొరియా వెళ్లారు. అమెరికా పర్యటన విజయవంతంగా ముగిసిందని రేవంత్ పేర్కొన్నారు. అమెరికాకు కొత్త తెలంగాణను పరిచయం చేశామని రేవంత్ అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా పేరున్న అమెరికా భారీ కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయన్నారు.

# నెలాఖరులోగా 'నామినేటెడ్'

### 25కిపైగా కార్పొరేషన్ పదవుల భర్తీ యోచనలో సీఎం రేవంత్
### సీఎం అమెరికా నుంచి తిరిగి రాగానే ఢిల్లీకి..
### టీపీసీసీ చీఫ్ ఎంపిక, నామినేటెడ్ అంశాలకు లైన్‌క్లియర్ అయ్యే ఛాన్స్
### మూడు, నాలుగు కీలక కార్పొరేషన్లను ఎమ్మెల్యేలకు ఇచ్చే యోచన!
### ఈసారి కులాల కార్పొరేషన్లకు కూడా ఛైర్మన్ల నియామకాలు



హైదరాబాద్: కాంగ్రెస్ నేతలకు మరోసారి పదవుల పందేరం చేసేందుకు రంగం సిద్ధమవుతోంది. రెండో దఫా నామినేటెడ్ పదవుల భర్తీపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టిపెట్టినట్టు తెలిసింది. ఇంతకుముందు 36 కార్పొరేషన్లకు ఛైర్మన్లను నియమించగా.. ఈసారి మరో 25కుపైగా పోస్టులను నింపే యోచనలో ఉన్నట్టు సమాచారం. సీఎం రేవంత్ అమెరికా, దక్షిణ కొరియాల పర్యటన పూర్తి చేసుకుని వచ్చాక..

**ఢిల్లీ వెళ్లి ఈ విషయంపై అధిష్టానంతో చర్చలు**

జరపనున్నారని పార్టీ వర్గాలు చెప్తున్నాయి. పీసీసీ కొత్త అధ్యక్షుడి ఎంపికతోపాటు నామినేటెడ్ పోస్టుల భర్తీకి లైన్ క్లియర్ అవుతుందని.. ఈ నెలాఖరులోపే నామినేటెడ్ పదవుల జాబితా వెలువడుతుందని వెల్లడిస్తున్నాయి.

**పదవుల కోసం ఎదురుచూపులు ఎన్నో..**

తొలి దఫాలో పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్లు దక్కనివారు, జిల్లా అధ్యక్షులు, ఇతర ముఖ్యనేతలు కలిపి 36 మందికి కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు అప్పగించారు. ఆ జాబితాలో చోటుదక్కని చాలా మంది మలి జాబితా కోసం ఎదురుచూస్తున్నారు. చాలా కాలం నుంచీ పార్టీలో పనిచేస్తున్నవారు, విద్యార్థి నాయకులు, అధికార ప్రతినిధులుగా పనిచేస్తున్నవారు, మహిళా నేతలతోపాటు కొందరు సీనియర్లు కూడా పదవులు ఆశిస్తున్నారు. నెల రోజుల క్రితమే రెండో దఫా పదవుల పందేరం ఉంటుందనే చర్చ జరిగినా ఆ దిశగా అడుగులు పడలేదు. పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది దగ్గరపడుతోందని, వీలైనంత త్వరగా పదవులు ఇవ్వాలని ఆశావహులు రాష్ట్ర పార్టీ నాయకత్వానికి, అధిష్టానానికి విజ్ఞప్తులు చేస్తున్నారు.

**ఈసారి ఎమ్మెల్యేలకు కూడా!**

రెండో రౌండ్ నామినేటెడ్ పదవుల జాబితాలో పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలకు కీలక కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు దక్కనున్నట్టు చర్చ జరుగుతోంది. ఆర్టీసీ, సివిల్ సప్లైస్, మూసీ రివర్‌ఫ్రంట్ వంటి ముఖ్యమైన కార్పొరేషన్లను ఎమ్మెల్యేలకు అప్పగిస్తారని.. సామాజిక సమీకరణాల నేపథ్యంలో మంత్రివర్గంలో స్థానం దక్కనివారికి ఛైర్మన్ పదవులతోపాటు కేబినెట్ హోదా కల్పిస్తారని సమాచారం. ఇక బేవరేజెస్ కార్పొరేషన్, వైద్య మౌలిక సదుపాయాల కల్పన, హ్యాండ్లూమ్స్, గీత కార్పొరేషన్ తదితర పోస్టులు కూడా ముఖ్య నేతలకు అప్పగించనున్నట్టు తెలిసింది. వీటితోపాటు రాష్ట్రంలో ఏర్పాటు చేసిన కుల కార్పొరేషన్లకు కూడా ఈసారి ఛైర్మన్లను ప్రకటించే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటివరకు వైశ్య కార్పొరేషన్‌కు మాత్రమే ఛైర్మన్‌ను ప్రకటించగా.. మిగతా కులాల కార్పొరేషన్లకు కూడా ఛైర్మన్లను ప్రకటించాలని టీపీసీసీ నాయకత్వంపై ఒత్తిడులు వస్తున్నాయి.

# 'విదేశీ విద్య'కు నిధి ఏది

### బీసీ సంక్షేమశాఖలో బకాయిలు రూ.100 కోట్లకుపైనే..
### 2024-25 వార్షికబడ్జెట్‌లో ఈ పథకానికి రూ.80 కోట్ల కేటాయింపు
### నాలుగేళ్లుగా బిల్లులన్నీ పెండింగ్‌లోనే..

నల్లగొండ జిల్లాకు చెందిన స్వాతి (పేరుమార్చాం) 2019-20 సంవత్సరంలో విద్యానిధి పథకానికి అర్హత సాధించి అమెరికాకు వెళ్లి ఎంఎస్ చేసింది. మొదటి సంవత్సరం పూర్తయిన తర్వాత సర్టిఫికెట్లు అన్నీ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసి అధికారులను పలుమార్లు సంప్రదిస్తే తొలివిడత సాయం కింద రూ.10 లక్షలు అందాయి. రెండో సంవత్సరం కోర్సు పూర్తి చేసి దాదాపు మూడు సంవత్సరాలు కావొస్తున్నా ఇప్పటివరకు రెండో విడత సాయం రూ.10 లక్షలు ఇంకా అందలేదు. ఇప్పటివరకు దాదాపు ఇరవైసార్లు బీసీ సంక్షేమ శాఖ అధికారుల చుట్టూ తిరిగినా, ఎప్పుడిస్తారనే దానిపై సరైన సమాధానం రాలేదు.

హైదరాబాద్: విదేశీ విద్యానిధి బకాయిల చెల్లింపులపై నీలినీడలు కమ్ముకున్నాయి. బకాయిలు రూ.100 కోట్లకు పైగా ఉండగా, ఈ బడ్జెట్‌లో కేవలం రూ.80 కోట్లే కేటాయించారు. దీంతో బకాయిల చెల్లింపుల ప్రక్రియ అటకెక్కినట్టేనా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ పథకం కింద అర్హత సాధించి విదేశాలకు వెళ్లి కోర్సు పూర్తి చేసినా, ఆ విద్యార్థులకు ఇంకా రెండోవిడత ఆర్థికసాయం అందనే లేదు. 2019-20 వార్షిక సంవత్సరం నుంచి విద్యానిధి నిధుల విడుదల నెమ్మదించింది. దీంతో బీసీ సంక్షేమశాఖ తనవద్ద ఉన్న నిధుల లభ్యతకు అనుగుణంగా విద్యార్థులకు మొదటివిడత సాయాన్ని అందిస్తూ రాగా... క్రమంగా రెండోవిడత సాయం అందలేదు. కోర్సు పూర్తి చేసి సంవత్సరాలు గడుస్తున్నా ప్రభుత్వం రెండోవిడత ఇవ్వకపోవడంతో ఆయా విద్యార్థులు దీనిపై ఆశలు వదులుకునే పరిస్థితి ఏర్పడింది.

**ఏటా రూ.60 కోట్లు కేటాయిస్తున్నా..**

విదేశాల్లో ఉన్నతవిద్య అభ్యసించే బీసీ పేద విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం మహాత్మా జ్యోతిబాపూలే విదేశీ విద్యానిధి పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకం కింద అర్హత సాధించిన విద్యార్థి ఉన్నతవిద్య చదివేందుకు ఆర్థికసాయం కింద గరిష్టంగా రూ.20 లక్షలు




అందిస్తుంది. ఈ మొత్తాన్ని విద్యార్థి తిరిగి చెల్లించాల్సిన పనిలేదు. ప్రతి సంవత్సరం ఈ పథకం కింద 300 మందికి సాయం చేసేలా విద్యార్థుల అర్హతలను గుర్తించి లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్థుల బ్యాంకు ఖాతాల్లోనే రెండు వాయిదాల్లో రూ.10లక్షల చొప్పున ప్రభుత్వం జమ చేసేది. అయితే నాలుగేళ్లుగా ఈ పథకానికి నిధుల విడుదల తగ్గిపోయింది. ఏటా ఈ పథకం కింద రూ.60 కోట్లు బడ్జెట్‌లో కేటాయిస్తున్నా, వార్షిక సంవత్సరం పూర్తయ్యే నాటికి నిధుల విడుదల మాత్రం పూర్తిస్థాయి లో జరగడం లేదు. ఫలితంగా బకాయిలు పేరుకుపో యాయి. 2019-20 వార్షిక సంవత్సరం నుంచి పూర్తి స్థాయి నిధులివ్వకపోవడంతో ఇప్పటివరకు రూ.100 కోట్లు బకాయిలున్నట్టు బీసీ సంక్షేమశాఖ వర్గాలు చెబుతున్నాయి.

**నిధుల లభ్యతను బట్టి మంజూరు..**

విద్యానిధి పథకం కింద ప్రభుత్వం బీసీ సంక్షేమశాఖకు ఏటా రూ.60కోట్లు బడ్జెట్‌లో కేటాయిస్తుంది. కానీ వార్షిక సంవత్సరం ముగిసే నాటికి కేటాయించిన బడ్జెట్‌లో అరకొరగానే ప్రభుత్వం నిధులు విడుదల చేస్తోంది. ఈ క్రమంలో అర్హత సాధించిన విద్యార్థులకు తొలివిడత కింద రూ.10లక్షలు చొప్పున ఖాతాల్లో జమ చేస్తున్న బీసీ సంక్షేమశాఖ...ఆ తర్వాత రెండోవిడత చెల్లింపులపై చేతులెత్తేసింది. దీంతో ఆ చెల్లింపులు క్రమంగా పేరుకుపోతు న్నాయి. 2019-20, 2020-21, 2021-22 విద్యా సంవత్సరాలకు సంబంధించి చాలామంది విద్యార్థులకు తొలివిడత నిధులు అందగా... 2022-23 విద్యా సంవత్సరం విద్యార్థులకు మాత్రం తొలివిడత నిధులు కూడా అందలేదు.

# దేశ'భుక్తి' గేయం





ఎప్పటి గురజాడ! ఎప్పటి దేశభక్తి గీతం! నూటపాతికేళ్ళ క్రితం నాటి ఆ గీతం ఇన్ని కోట్ల తెలుగుప్రజల పెదాలపై ఎన్ని కోట్ల సార్లు నర్తించి ఉంటుంది! 'దేశమును ప్రేమించుమన్నా' అని చెప్పే ఆ గీతం నిత్యస్మరణనే కాదు, నిరంతరాచరణను ఉద్బోధించడం లేదా అది కాలభేదాలను దాటి నూతనత్వాన్ని తెచ్చుకునే సముజ్వలపాఠం కాదా? దాని సారమూ, సందేశమూ జాతి జనులలో ఇప్పటికైనా ఇంకాయా మనదేశం లాంటి జనతంత్ర వ్యవస్థలో రాజకీయ, ఆర్థిక, సామాజికాది అన్ని రంగాలకూ ఎప్పటికీ దిశానిర్దేశం చేసే మహిమాన్విత మంత్రం ఆ గీతం! అరవై అయిదు పంక్తుల ఆ గీతంలో మనకు ఎంత చటుక్కున గుర్తొస్తాయో, అంతే అలవోకగా మరచిపోయే పంక్తులు రెండేబీ అవి, 'దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్'! ఆ కవితాహారంలో అవే మణిపూసలైన మహావాక్యాలు. దేశాన్ని మట్టిగానూ, భూభాగంగానూ చూడడమే పరిపాటి కాగా, మనుషులుగా గుర్తించిన గురజాడ తన కాలానికి ఎన్నో మన్వంతరాలు ముందున్నాడు. దేశమంటే మనుషులని ఎలుగెత్తి చాటడంలో వేల సంవత్సరాల వెనక్కి వెళ్లగలిగిన విలక్షణ క్రాంతదర్శి ఆయన. దేశమూ, రాజ్యమూ అనే భావనే అంకురించని గణసమాజంలో అస్తిత్వానికి మనిషే మణిదీపమూ, కొలమానమూనూ... గురజాడ గీతోపదేశానికి పూర్తి వ్యతిరేకదిశలో నేటి మన ప్రజాస్వామికగమనం సాగుతున్నవైనాన్ని ఆ గీతంలోని ప్రతి చరణమూ ఛెళ్ళున చరచి చెబుతుంది. వొట్టి మాటలు కట్టిపెట్టి, గట్టి మేలు తలపెట్టమంటాడాయన. మంచి గతమున కొంచెమే, మందగించక ముందుకడుగేయమంటాడు. వ్యర్థకలహం వద్దనీ, కత్తి వైరం కాల్చమనీ హితవు చెబుతాడు. దేశాభిమానపు గొప్పలు మానేసి జనానికి నికరంగా పనికొచ్చేది చేసి చూపమంటాడు. దేశస్థులంతా చెట్టపట్టాలు వేసుకు నడవాలనీ, అన్ని జాతులూ, మతాలూ అన్నదమ్ముల్లా మెలగాలనీ సందేశిస్తాడు. మతం వేరైనా మనసులొకటై మనుషులుండాలంటాడు. దేశమనే దొడ్డవృక్షం ప్రేమలనే పూలెత్తాలనీ, ఆ చెట్టు మూలం నరుల చెమటతో తడిసి ధనమనే పంట పండించాలనీ స్వప్నిస్తాడు... మరో రెండురోజుల్లో 78వ స్వాతంత్ర్య దినోత్సవానికి ముస్తాబవుతున్న భారత జనతంత్ర ప్రస్థానం గురజాడ చూపిన జాడకు ఏ కొంచెమైనా దగ్గరగా ఉందా? వొట్టి మాటల వరదలో గట్టి మేలు గడ్డిపరక అయింది. మంచి అంతా గతంలోనే ఉందని చెప్పి జనాన్ని వెనకడుగు పట్టించడమే రాజకీయమైంది. దేశం వ్యర్థకలహాలు, కత్తివైరాలతో సంకుల సమరాంగణమైంది. జనాన్ని చీల్చి పాలించడమే అధికార పరమపదానికి సోపానమైంది. దేశమనే దొడ్డవృక్షం ప్రేమలనే పూలెత్తడం లేదుబీ వైర, విద్వేషాల విరితావులు వీస్తోంది. ఆ చెట్టు మూలం మనుషుల చెమటతో తడిసి ధనమనే పంట పండించాలన్న కవి ఆశాభావం, ఇప్పటికీ గట్టిగా వేటుపడని నిరుద్యోగపు జడలమర్రి కింద నిలువునా సమాధి అయే ఉంది. దేశమంటే మనుషులనే కాదు, ఆ మనుషులకు ఏది అత్యవసరమో గురజాడ ఉద్ఘాటిస్తాడు. తిండి కలిగితె కండ కలదోయ్, కండగలవాడేను మనిషోయని, మనిషిని నిర్వచిస్తాడుబీ ఈసురోమని మనుషులుంటే దేశమేగతి బాగుపడుతుందంటాడుబీ మనిషి సంపూర్ణ జవసత్త్వాలతో హుందాగా శిరసెత్తుకు జీవిస్తూ దేశాభివృద్ధిలో భాగస్వామి అవడానికీ, తిండిపుష్టికీ ఉన్న అన్యోన్య సంబంధాన్ని ఆనాడే నొక్కిచెబుతాడు. అటువంటిది, యావత్ప్రజలకూ పుష్టికరమైన ఆహారాన్ని సమకూర్చే లక్ష్యానికి ఇప్పటికీ యోజనాల దూరంలోనే ఉన్నాం. పోషకాహార లోపంతో ఉసూరుమంటున్న ప్రపంచ బాలల్లో 50 శాతం భారత్‌లోనే ఉన్నారనీ, కేవలం పదిశాతం మందికే పోషకాహారం అందుతోందనీ గణాంకాలు చెబుతున్నాయి. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-5 ప్రకారం, అయిదేళ్ళ లోపు వయసు పిల్లల్లో శారీరకమైన ఎదుగుదల లోపించినవారు 35 శాతానికి పైగా, బలహీనులు దాదాపు 20 శాతమూ ఉన్నారు. రక్తహీనతను ఎదుర్కొంటున్న పురుషులు, మహిళలు, పిల్లల శాతం గరిష్ఠంగా 67 నుంచి కనిష్ఠంగా 25 వరకూ ఉంది. 2023 లెక్కల ప్రకారమే మన దేశంలో 74 శాతం మందికి ఆరోగ్యకరమైన ఆహారం అందుబాటులో లేదు. ప్రపంచ ఆకలి సూచిలో భారత్ స్థానం ఆందోళన గొలుపుతూ 28.7 దగ్గర ఉంది. భారత్ త్వరలోనే 5 ట్రిలియన్ల ఆర్థికత అవుతుందనీ, ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థికతలలో మూడవది కాబోతోందనీ పాలకులు అరచేతి స్వర్గాలు ఆవిష్కరిస్తుంటే అసలు నిజాలు ఇలా నిలువునా వెక్కిరిస్తున్నాయి. ఇప్పటికీ దేశ జనాభాలో సగానికి పైగా, 81 కోట్లమంది నెలకు అయిదు కిలోల రేషన్ పైనే ఆధారపడుతున్నారు. ఈ మాత్రానికీ నోచుకోని వలస, అసంఘటిత రంగ శ్రామికులు 8 కోట్లమంది ఉన్నారు. జనాభా లెక్కల సేకరణ సకాలంలో జరిగి ఉంటే ఈ సంఖ్య ఇంకా పెరిగేదంటున్నారు. కోవిడ్ దరిమిలా వీరిని కూడా ఆహార భద్రతా చట్టం కిందికి తేవాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలు బేఖాతరయ్యాయి. పైగా తాజా బడ్జెట్‌లో ఆహార సబ్సిడీపై ఇంకా కోత పడింది. పోషకాహార లోపం వల్ల భారత్ తన స్థూల జాతీయోత్పత్తిలో ఏకంగా 4 శాతం నష్టపోతోంది. తిండికి, కండకు, మనిషికిబీ దేశాభివృద్ధిలో మనిషి పాత్రకు ఉన్న అన్యోన్యాన్ని ఆనాడే చెప్పిన గురజాడది ఎంత గొప్ప ముందుచూపు! దేశభక్తిని, దేశభుక్తితో మేళవించిన గురజాడ గీతం అంతర్జాతీయ గీతమే కాగలిగినదైనా రాష్ట్రీయ గీతం కూడా కాకపోవడం విషాదం కాదూ!



# ఫారిన్ బ్యూటీలా మురిపిస్తోన్న సీతమ్మ!



గ్లామర్ వరల్డ్ లో అందాల భామల మధ్య పోటీ ఎలా ఉంటుందన్నది చెప్పాల్సిన పనిలేదు. ఎవరైనా నిత్య నూతనంగా కనిపించాల్సిందే. అందులోనూ తాము సంథింగ్ స్పెషల్ అనిపించాలి. నలుగురి దారిలో వెళ్లడం కాదు. నలుగురు మన దారిలో నడిచేలా చేసినప్పుడే సక్సెస్ అవుతాం. భామల మధ్య పోటీని తట్టుకుని నిలబడాలంటే? ఎలివేషన్ పరంగా ఎంతో చేయాల్సి ఉంటుంది. ఆ విషయంలో కృతిసనన్ అలియాస్ సీతమ్మ ఏమాత్రం తగ్గదు. సక్సెస్ క్రేజ్ని తెలివిగా రెట్టింపు చేసు కుంటుంది. ఫ్యాషన్ వరల్డ్ లో తానో బ్రాండ్ అని ఇప్పటికే చాలా సందర్భాల్లో ప్రూవ్ చేసింది. డిఫరెంట్ డిజైనర్ కాస్ట్యూమ్స్ లో కృతికి పోటీ ఉంటుందా? అనిపించింది. తాజాగా అమ్మడు మరోసారి నెటి జనుల దృష్టిని ఆకర్షించే లుక్ తో వచ్చేసింది. ఇదిగో ఇక్కడిలా ఏకంగా విదేశీ మోడల్స్ నే తలపించింది. అమ్మడు కటౌట్ కి తగ్గ దుస్తులు ధరించి అచ్చంగా ఫారిన్ బ్యూటీ ఫీల్ తీసుకొచ్చింది. నడుం దగ్గర నుంచి కాళ్ల వరకూ ధరించిన పీస్..మ్యాచింగ్ టాప్ లో ధరించిన స్కిన్ టైట్ బ్లౌజ్ లో మోడ్రన్ బ్యూటీలా హైలైట్ అవుతుంది. ఇక అమ్మడి హెయిర్ స్టైల్ అయితే ఏకంగా రష్యన్ బ్యూటీనే తలపిస్తుంది. గోల్డ్ కలర్ సిల్కీ హెయిర్ స్టైల్ లో వావ్ అనిపిస్తుంది. బ్యాక్ గ్రౌండ్ ఎరుపు రంగు లొకేషన్ కృతిని మరింత ప్రకాశవంతంగా మలిచింది. కాళ్లకు హైహీల్స్ ధరించి..రెండు చేతులు చాచి వివిధ భంగిమల్లో కెమెరాకి ఫోజులిచ్చింది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ అవుతుంది. కృతిని ఇలాంటి ఫోజులో అభిమానులు ఇంతవరకూ చూడలేదు. దీంతో ఆ ఫోటో సంథింగ్ స్పెషల్ అంటూ కామెంట్లు పెడుతున్నారు. ఇటీవలే %-%ది క్రూ%-%తో అమ్మడు మరో సక్సస్ ఖాతాలో వేసుకున్న సంగతి తెలిసిందే.

## కల్కి 2898 ఏడీ...

## ఆరోవారంలో కూడా అదే జోరు

డార్లింగ్ ప్రభాస్ కల్కి 2898ఏడీ మూవీ ఇప్పటికే వరల్డ్ వైడ్ గా 11000 కోట్ల కలెక్షన్స్ అందుకొని ఈ ఏడాది హైయెస్ట్ గ్రాస్ మూవీగా నిలిచింది. నాగ్ అశ్విన్ సృష్టించిన ఫ్యూచరిస్టిక్ ప్రపంచానికి ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. అందుకే సినిమాకి ఎవ్వరూ ఊహించని స్థాయిలో ఆదరణ లభించింది. ఇదిలా ఉంటే ఈ సినిమా ఆరో వారంలోకి అడుగుపెట్టింది. ఆల్ మోస్ట్ వరల్డ్ వైడ్ గా మెజారిటీ సినీ ప్రియులు ఈ సినిమాని వీక్షించారు. చూడని వారు ఓటీటీలో ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తున్నారు. అయితే కొంతమందికి వీకెండ్స్ లో సినిమాలకి వెళ్లే అలవాటు ఉంటుంది. అలాగే కల్కి మూవీకి తెలుగు రాష్ట్రాలలో టికెట్ ధరల్ని కూడా గణనీయంగా తగ్గించారు. 100 రూపాయిలకి సినిమా చూసే ఛాన్స్ అందించారు. దీంతో మళ్ళీ కల్కి సినిమాని చూడటానికి ఎక్కువ మంది ఆసక్తి చూపిస్తున్నారు. ఈ ప్రభావం కలెక్షన్స్ లో స్పష్టంగా కనిపించింది. కల్కి మూవీకి శుక్రవారం 65 లక్షల షేర్ వచ్చింది. అయితే శనివారం రెట్టింపు కలెక్షన్స్ రావడం విశేషం. ఏకంగా 1.35 కోట్ల షేర్ వరల్డ్ వైడ్ గా అందుకుంది. దీంతో కల్కి మూవీ టోటల్ షేర్ 637.95 కోట్లకి చేరింది. అందులో హిందీ వెర్షన్ నుంచి 96 లక్షల షేర్ ఉండటం విశేషం. ఆదివారం కూడా కలెక్షన్స్ మరింత పెరిగే అవకాశం ఉందనే మాట వినిపిస్తోంది. ఈ వీకెండ్ తర్వాత సినిమాని ఆల్ మోస్ట్ థియేటర్స్ నుంచి తీసేసే ఛాన్స్ ఉంది. హాలీవుడ్ మూవీ డెడ్ పూల్ అండ్ అండ్ వాల్వరిన్ సినిమాకి ఇండియాలో మంచి ఆదరణ లభిస్తోంది. దీంతో కల్కి సినిమా లాంగ్ రన్ కలెక్షన్స్ 640 కోట్ల షేర్ దగ్గర క్లోజ్ అయ్యే ఛాన్స్ ఉందని ట్రేడ్ పండితులు చెబుతున్నారు. ఇండియన్ బాక్సాఫీస్ దగ్గర హైయెస్ట్ షేర్ అందుకున్న టాప్ 10 చిత్రాల జాబితాలో కల్కి మూవీ కూడా చేరుతుందని సినీ విశ్లేషకులు అంటున్నారు. నార్త్ అమెరికాలో కూడా నాన్ బాహుబలి 2 రికార్డులని కలెక్షన్స్ పరంగా కల్కి బ్రేక్ చేసింది. హిందీలో కూడా 300ం కోట్ల కలెక్షన్స్ కి సమీపంలో ఉంది. ఇక ఓటీటీలో రిలీజ్ కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. డిజిటల్ స్ట్రీమింగ్ లోకి వచ్చిన తర్వాత హాలీవుడ్ దర్శక, నిర్మాతలు కల్కి సినిమాపై ఫోకస్ చేసే ఛాన్స్ ఉందనే మాట వినిపిస్తోంది.





కల్కి బ్లాక్ బస్టర్ హిట్ తో సీక్వెల్ పై అంచనాలు పెరిగిపోయాయి. ఇప్పటికే పార్ట్ 2 షూటింగ్ 60% కంప్లీట్ అయ్యిందని నిర్మాత చెప్పారు. అయితే మళ్ళీ కొన్ని సీన్స్ రీషూట్ చేసే అవకాశం ఉందనే మాట వినిపిస్తోంది. ఈ ఏడాది ఆఖరిన లేదంటే వచ్చే ఏడాది ఆరంభంలో కల్కి 2898ఏడీ పార్ట్ 2 షూటింగ్ స్టార్ట్ కావొచ్చని ఇండస్ట్రీలో చర్చ నడుస్తోంది.

# ప్రగ్య అల్ట్రా గ్లామ్ స్టన్నర్ లుక్



కంచె బ్యూటీ ప్రగ్య జైశ్వాల్ ప్రతిభ గురించి చెప్పాల్సిన పని లేదు. నటించిన తొలి సినిమాతోనే యువతరం హృదయాలపై చెరగని ముద్ర వేసింది. బాలయ్య బాబు సరసనా ఓ భారీ చిత్రంలో నటించింది. కానీ ఈ భామకు ఆ తర్వాత ఆశించిన సక్సెస్ లేదు. ప్రస్తుతం అక్షయ్ కుమార్, వాణీ కపూర్, తాప్సీ పన్నులతో కలిసి %-%ఖేల్ ఖేల్ మే%-% చిత్రంతో బాలీవుడ్లో నటిస్తోంది. ఇంతకుముందు సల్మాన్ సినిమాలో కేవలం అతిథిగా కనిపించిన ప్రగ్యకు ఇప్పుడు ఇది మరో పెద్ద ఆఫర్. దీనితో పాటు ఎన్బీకే 109 - టైసన్ నాయుడు అనే రెండు తెలుగు చిత్రాలలో పని చేస్తోంది. రెండోసారి బాలకృష్ణ సరసన నటించే అవకాశం అందుకుంది ఈ లక్కీ గాళ్. ప్రగ్య ఇటీవల సోషల్ మీడియాల్లో నిరంతర ఫోటో ట్రీట్ ఇస్తోంది. కొద్ది రోజుల క్రితం బికినీ బీచ్ సెలబ్రేషన్స్ కి సంబంధించిన ఫోటోలను ప్రగ్య షేర్ చేయగా వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఇప్పుడు డియోన్ లీ లాంటి ప్రఖ్యాత బ్రాండెడ్ కంపెనీ మినీ దుస్తుల్లో కనిపించి మతులు చెడగొడుతోంది. ప్రస్తుతం విడుదలకు సిద్ధంగా ఉన్న ఖేల్ ఖేల్ మే ప్రమోషన్స్ లో భాగంగా స్పెషల్ ఫోటోషూట్ ఇది. ప్రగ్య ఈ డ్రెస్ లో అల్ట్రా గ్లామరస్ గా కనిపిస్తోందని ప్రశంసలు కురుస్తున్నాయి. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్స్ యువతరం వాట్సాపుల్లో వైరల్ గా మారుతున్నాయి. మరోవైపు ప్రగ్య వరుస ఇంటర్వ్యూల్లో టాలీవుడ్ ప్రాజెక్టుల గురించి ప్రస్థావిస్తోంది. ప్రగ్య - ఖేల్ ఖేల్ మే- సినిమా ప్రచార కార్యక్రమాలలో తన గతానుభవాల గురించి ప్రస్థావిస్తూ... టాలీవుడ్ సీనియర్ హీరో నందమూరి బాలకృష్ణతో కలిసి పనిచేసినప్పటి అనుభవాలను షేర్ చేసింది. నందమూరి నటసింహం బాలకృష్ణ 100 పైగా చిత్రాల్లో నటించారు. ప్రస్తుతం ఎన్బికె 109 లో నటిస్తోంది. ఈ సినిమాతో పాటు - టైసన్ నాయుడు - అనే చిత్రంలోను నటిస్తోంది. ఈ రెండు పాత్రలను చాలా ప్రత్యేకమైనవని ప్రగ్య అభివర్ణించింది. బాలకృష్ణతో తన వృత్తిపరమైన ప్రయాణం గురించి ప్రగ్యా వెల్లడించింది. ఇది నా వృత్తిగత జీవితంలో అత్యంత సుసంపన్నమైన అనుభవాలలో ఒకటి. నటి లేదా నటుడు ప్రతి షాట్ను దాదాపు మొదటి షాట్గా పరిగణించాలని నేను తెలుసుకున్నాను. సర్ కోసం.. ప్రతి షాట్ చాలా ముఖ్యమైన షాట్. చేసే పని విషయంలో ఆయన అభిరుచి, ఉత్సాహం ది బెస్ట్ ని అందించేలా చేస్తుంది. ా%. రవీంద్ర దర్శకత్వంలో %చీదీఖ% 109 తెరకెక్కుతోంది. ఇది భారీ యాక్షన్ ప్యాక్డ్ రొమాంటిక్ మూవీగా రూపొందుతోంది. ఈ చిత్రంలో దుల్కర్ సల్మాన్, బాబీ డియోల్, పాయల్ రాజ్పుత్ ఇతర ప్రధాన పాత్రల్లో కనిపించనున్నారు. ప్రకాష్ రాజ్, ఊర్వశి రౌటేలా, రోనిత్ రాయ్, పోసాని కృష్ణ మురళి, చాందిని చౌదరి తారాగణంలో చేరారు.

# దిశా పటానీని ఇలా ఎప్పుడూ చూసి ఉండరు!



ఫ్యాషనిస్టా కొత్త అవతారం ఇప్పుడు ట్రెండీ టాపిక్ గా మారింది. ఇన్నాళ్లు సీకే బ్రాండ్ ఫోటోషూట్లతో మతులు చెడగొట్టిన దిశా ఇప్పుడు సరికొత్త ట్రెండీ అవతార్ తో అభిమానుల ముందుకు వచ్చింది. సోషల్ మీడియాలో ఈ బ్యూటీ తాజా లుక్ వైరల్ గా దూసుకెళుతోంది. నిజానికి ఇది రెగ్యులర్ ఫ్యాషన్ ఎంపిక కానే కాదు. సంథింగ్ స్పెషల్ సెలెక్షన్ అని పొగిడేయాల్సిందే. దిశా పటానీ కొన్నేళ్లుగా ప్రఖ్యాత కెల్విన్ క్లెయిన్ ఇన్నర్ లు ధరించి వెబ్ లో హీట్ పుట్టించేది. అందుకు భిన్నంగా ఇప్పుడు ఒక చినుగుల డిజైనర్ ఫ్రాకులో కనిపించింది. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్ ని యువతరం వైరల్ గా షేర్ చేస్తోంది. దిశా ఈ ఫోటోషూట్లో ఆయిలీ అందాలతో మతులు చెడగొడుతోంది. టోన్డ్ బాడీ, పర్ఫెక్ట్ ఫిట్ అందాలకు తగ్గట్టు టోన్డ్ లెగ్స్ సౌందర్యాన్ని దిశా ఈ ఫోటోషూట్ లో ఆవిష్కరించింది. %ూశ్రీంశీ =ఝుం% - జిమ్ లో కష్టపడుతున్న స్టార్ కిడ్ అయితే ఈ డిజైనర్ లుక్ చూడగానే..... దిశాను అలా చినిగిన గోనె సంచులతో చుట్టేశారేమిటీ? అంటూ మాస్ అభిమానులు సరదాగా వ్యాఖ్యానిస్తున్నారు. మరోవైపు దిశా కోస్టార్ ఎల్లీ అవ్ రామ్ ఈ లుక్ స్టన్నింగ్ అంటూ ప్రశంసించారు. కెరీర్ మ్యాటర్ కి వస్తే... ఈ ఏడాది బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ 'కల్కి 2989 ఏడి'లో ప్రభాస్ సరసన నటించింది. ఈ భారీ చిత్రంలో గెస్ట్ రోల్ లో కనిపించిన దిశా, తదుపరి సూర్య కంగువలోను కనిపించనుంది. హిందీలో కామెడీ ఎంటర్ టైనర్ వెల్కమ్ టు ది జంగిల్ లో దిశా ప్రధాన పాత్రలో కనిపించనుంది. వర్షాల కారణంగా ఈ సినిమా చిత్రీకరణ అంతకంతకు ఆలస్యమైంది. ఆగస్ట్ 9 నుంచి తదుపరి చిత్రీకరణ పునఃప్రారంభం కానుంది. అక్షయ్ కుమార్, సునీల్ శెట్టి, రవీనా టాండన్, జాక్వెలిన్ ఫెర్నాండెజ్ సహా దిశా పటానీ ఇందులో నటిస్తున్నారు. ఈ చిత్రంలో అక్షయ్ కుమార్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. సంజయ్ దత్, సునీల్ శెట్టి, అర్షద్ వార్సీ, పరేష్ రావల్, జానీ లీవర్, రాజ్పాల్ యాదవ్, తుషార్ కపూర్, శ్రేయాస్ తల్పాడే, కృష్ణ అభిషేక్, కికు శారదా, దలేర్ మెహందీ, మికా సింగ్, రాహుల్ దేవ్, ముకేష్, రాహుల్ దేవ్ వంటి ప్రతిభావంతులు నటిస్తున్నారు. ఈ చిత్రం 20 డిసెంబర్ 2024న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కానుంది.

